# ముఖ్యమంత్రి జగన్ తో సంక్షేమ రాజ్యం

● మాజీ మంత్రి వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం



**కిర్లంపూడి,మే 1 (వార్తాప్రభ) :** ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ రాజ్యం వస్తుందని మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో పిఠాపురం నియోజ కవర్గ దొంతమూరు, పి.రాయవరం, తిమ్మా పురం,చిన జగ్గంపేట,రాపర్తి, వైసీపీ కార్యకర్త లు,ముద్రగడ అభిమానులు ముద్రగడ ను కలిసి వైసీపీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ముద్రగడ నివాసానికి వచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు ముద్రగడ అనుచరులుకి మ-ుద్రగడ తనయుడు గిరిబాబు సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ముద్రగడ మాట్లాడుతూ చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కి ఓటేస్తే రాష్ట్రంలో సంక్షోభం తప్పదన్నారు. ముఖ్యమంత్రి జగన్ ను మళ్లీ గెలిపించుకుంటే ఇంటి ఇంటికి సంక్షేమం అందుతుందన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడించాలని ,వంగా గీతను గెలిపించాలని,ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. యువతకి ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారని ముద్రగడ తెలిపారు.

# చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి - పోలీస్ అబ్జర్వర్ ప్రీతీందర్ సింగ్

● జిల్లాలో సుడిగాలి పర్యటన చేసిన పోలీస్ అబ్జర్వర్






**మైలవరం,మే 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ రాష్ట్రాల సరిహద్దులలోని తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరువూరు ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్, మైలవరం పోలీస్ స్టేషన్ పరిధి లోని మొరుసుమిల్లి చెక్ పోస్ట్ లను బుధవారం అబ్జర్వర్ ప్రీతిందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈనెల 13 వ తేదీన సాధారణ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు,మద్యం అక్రమ రవాణ జరుగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపా రు.ఇరువైపులా వచ్చి పోయే వారిని పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే విడిచి పెట్టాలన్నారు.అధిక మొత్తంలో నగదు ధ్రువీకరణ పత్రాలు లేకుండా రవాణ జరుగుతుంటే స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు.చెక్ పోస్టుల వద్ద రికార్డులు తనిఖీ చేశారు.అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ పరిశీలకులు ప్రీతీందర్ సింగ్ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి ఆకుల రాజీనామా



**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** అసెంబ్లీ ఎన్నికల్లో తనకు పోటీ చేసే అవకాశం ఇవ్వలేదని కినుక వహించిన పీసీసీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కాకినాడకు చెందిన నేత ఆకుల వెంకటరమణ తన పదవికి, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కు వ్రాసిన రాజీనామా లేఖను బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పార్టీని నమ్ముకున్న వాళ్ళకు కాకుండా ఎటువంటి అను భవం లేని వ్యక్తులకు పార్టీ టిక్కెట్లు కేటాయించడంలో మాజీ కేంద్రమంత్రి పళ్లంరాజు పాత్ర ఉందన్నారు.రాష్ట్ర విభజన తర-ువాత కష్టకాలంలో పార్టీని పటిష్టపరిచేందుకు ఎంతో కృషి చేసినా అధిష్టానం తమను గుర్తించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాకినాడ నగర కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రచార కార్యదర్శి, సిటీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యులు తదితర పదవులు నిర్వహించినా పార్టీ తనను పక్కన పెట్టినట్లు వెల్లడించారు.పార్టీలో సీనియర్ నేతలు డీసీసీ అధ్యక్షుడు డా.పాండురంగారావు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు మాజీమంత్రి పళ్లంరాజు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఏకపక్ష నిర్ణయాలకు తన రాజకీయ భవిష్యత్తుకు భంగం ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. త్వరలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరతానని తెలిపారు.

# వేసవికాల శిక్షణ తరగతులు ప్రారంభం



**నర్సాపురం,మే 1 (వార్తాప్రభ) :** నరసాపురం మండలంలోని సరిపల్లి గ్రామంలో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభినట్లు నిర్వహకుడు మైలాబత్తుల ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో విద్యార్థిని విద్యార్థులకు 45 రోజుల శిక్షణ కాలంలో కంప్యూటర్ తరగతులు , డాన్స్ కొరియోగ్రఫీ మరియు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు కరాటే శిక్షణ తరగతులు బుధవారం సరిపల్లి అంబేద్కర్ భవనం లో స్థానిక సర్పంచ్ ఈద సురేష్ బాబు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక విద్యపై కూడా అవగహన కల్పిస్తే భవిష్యత్ లో అన్ని రంగాలలో నైపుణ్యత సంపాదించుకోవడానికి గొప్ప సువర్ణా వకాశం అని అన్నారు.ఈ శిక్షణ కేవలం 45 రాజులు మాత్రమే వుంటుంది అని అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సెర్టిఫికెట్లు బహుకరణ చేయడం జరుగుతుంది అని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఖితపూడి గ్రామ సర్పంచ్ చిట్టిబాబు సరిపల్లి గ్రామ ఉప సర్పంచ్ గమిడ రత్నరాజు రెవ జీజే మోజెస్ ఫన్నీ సోడదాసి శ్రీధర్ గ్రామ వైసిపి నాయకులు వర్ధనపు యేసు రత్నం గమిడి మధు బాబు మైలా బత్తుల కృష్ణంరాజు పిట్ట దేవిడ్సన్,టిడిపి నాయకులు దాయం బంగారు రాజు, గమిడి రాము చిన్నం సునీల్ మైలబత్తుల నరేష్ బల్ల అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి మేనిఫెస్టోతో ప్రజలందరికీ మేలు

● మేనిఫెస్టో పై హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు,పవన్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం ● తిమ్మాపురంలో భారీ బైక్ ర్యాలీ పాల్గొన్న నానాజీ



**కాకినాడ రూరల్,మే 1 (వార్తాప్రభ) :** త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, నియోజవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తిలు కూటమి ఉమ్మడి అసెంబ్లీ ,పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా పోలవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గ్లాసు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తొలుత ప్రజలందరికీ లబ్ధి చేకూర్చే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందని హర్షం వ్యక్తం చేస్తూ తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు తెదేపా, జనసేన శ్రేణులు పాలాభిషేకం చేశారు.అనంతరం తిమ్మాపురం గ్రామంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీతో పాటు కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పంతం నానాజీ ,పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు.సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు చేకూరే మేలును వివరించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ద్వారా మహిళకు ,పిల్లల చదువులకు ఆర్థిక తోడ్పాటు తో పాటు ఇంటింటికి రక్షిత తాగునీరు, పూర్ టు రిచ్, స్కిల్ డెవలప్మెంట్, సౌభాగ్య పథం ద్వారా చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సబ్సిడీ రుణాలు, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధి , య-ువత సంక్షేమం కోరుతూ మెగా డీఎస్సీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ , ఉద్యోగ కల్పన చేసే ఎం ఎస్ ఎం సెక్టార్కు ప్రోత్సాహకాలు, క్రీడలు, డిజిటల్ లైబ్రరీలు, ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన 10శాతం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు, ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తామని అన్నారు.వైసీపీ అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు టిడిపి ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారని అన్నారు.టిడిపి,జనసేన ,బిజెపి శ్రేణులు వైసీపీ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని,వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనుడు సీఎం జగన్ ను విమర్శించారు.2014-19 తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశామో ప్రజలందరికీ తెలుసునన్నారు. మరల అటువంటి అభివృద్ధిని కూటమి అసెంబ్లీ ,పార్లమెంట్ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపిస్తే వారితో కలిసి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాపులు ఐక్యతతో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి




**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** అన్ని సామాజిక వర్గీయులను కలుపుకుంటూ కాపులు కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కాకినాడ పార్లమెంటు జనసేన పార్టీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ పది రోజుల్లో ప్రతి ఒక్కరూ విద్వేషాలు, వ్యక్తిగత ద్వేషాలు వీడి జనసేనాని పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని ఆయన బలపరిచిన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన కూటమి అభ్యర్థులకు ఓట్లను వేసి గెలిపించాలని ఆయన సూచించారు. బుధవారం కాకినాడలోని సూర్య కళామందిరంలో కాపు సామాజిక వర్గ ఆత్మీయ సమావేశం నల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పది రోజులు కష్టపడితే విజయం మనకు అందుతుందన్నారు. పవన్కు మనమంతా సహకారం అందించాలని చెప్పారు. కాపు కార్పొరేషన్కు ఏడాదికి రెండు వేల కోట్లను అందిస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని తంగెళ్ల పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మించింది కాపు సామాజిక వర్గంలోనైనా ఆయన ఆశయం దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు అభివృద్ధిలో ముందుండాలనే తపన ఆయనకు ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అధ్యక్ష ఉపన్యాసం చేసి ప్రారంభించారు. తాను అన్ని కులాలతో ఉంటూ తమ వారిని గౌరవించుకుంటానని చెప్పారు. కాపు సామాజిక వర్గం జనసేనానిని అనుసరిస్తున్న విధానంలోని పయనించాలని సూచించారు. కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ కాపు సామాజిక వర్గాన్ని వర్గానికి బీసీ, ఎస్సీ, దళిత, మైనార్టీకి చెందిన వారందరూ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారని ఆ విధంగా మనమంతా కలిసి పయనించాలని సూచించారు. చిన్న చిన్న విభేదాలు వీడి కూటమి విజయానికి కృషి చేయాలని కోరారు. జనసేనాని పవన్ పిఠాపురం నుండి గెలిస్తే తమ కులాన్ని మార్చుకుంటాను అన్న పెద్దాయనకు బుద్ధి చెప్పాలని, ఆయనది ఇదేం వైఖరో అర్థం కావట్లేదని బాబు ఎద్దేవా చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థి వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు)మాట్లాడుతూ బలమైన సామాజిక వర్గమునకు తెలివైన ఆలోచన కలిగిన మాజీ సీఎం చంద్రబాబు, దేశాన్ని సుస్థిరత్లో ఉంచే పీఎంమోడీ కలయిక దేశ రక్షణగా అని భావించాలన్నారు. అందరూ ఓట్లను వేసి గెలుపులో ప్రధాన పాత్ర పోషించాలని కొండబాబు కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ టిడిపి అభ్యర్థి వనమాడి కొండబాబు, కాపు సామాజిక వర్గీయులు, బొలిశెట్టి సత్య, వరుపుల తమ్మయ్య బాబు, సుంకర తిరుమల కుమార్, రావిపాటి రామ్ గోపాల్, కరెడ్ల గోవిందు, నల్లా అజయ్, దాసరి కిరణ్, పోతుల విశ్వం, జానపాముల నాగబాబు, గంజి గోపి, శిరంగు సీతారాం, దుగ్గన బాబ్జి, గట్టి రవి, డా. రాజకుమార్ తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఆర్ సి యం స్వర్ణ జూబిలీ వేడుకల ను విజయవంతం చేయండి

● గురుశ్రీ కె.అనిల్ ఫ్రాన్సిస్ మే 3,4,5 తేదీలలో మైలవరం ఆర్ సి యం విచారణ దేవాలయ ప్రతిష్ఠోత్సవ మహోత్సవాలు

● 50 వసంతాల విశ్వాస పండుగ కు హాజరుకానున్న 40 గ్రామాల విశ్వాసు లు



**మైలవరం,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక క్రైస్తవుల సహాయమాత దేవాలయం 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మైలవరం ఆర్ సి యం విచారణ కర్తలు గురుశ్రీ కె.అనిల్ ఫ్రాన్సిస్ కోరారు.ఆలయం ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గురుశ్రీ కె.అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మైలవరం విచారణ దేవాలయ ప్రతిష్ఠోత్సవ మహొత్సవాలు ఈ నెల అనగా మే 3,4,5 తేదీలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దివంగతులైన బిషప్ మాధ్యు చెరియన్ కున్నెల్ వారు అలనాడు ఆశీర్వాధించి మొదలుపెట్టిన ఈ విచారణ నేడు 50 వసంతాలు (గోల్డెన్ జూబిలీ)జరుగుతున్న వేళ ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ఆహ్వానం పలుకుతున్నామన్నారు. 50వసంతాల పండుగగా మైలవరం విచారణ పరిధిలో ని 16 సంఘాల విశ్వాసులు,అలాగే చుట్టుపక్కల ఉన్న విశ్వాసులందరు కూడా ఈ ప్రతిష్ఠోత్సవ మహొత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంద ని తెలిపారు.మే 3,4,5 తేదీలలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్వస్థత ఆరాధనలు జరుగుతాయన్నారు.మే 5వ తారీఖున ప్రత్యేకమైన గోల్డెన్ జూబిలీ మహొత్స వాలు విజయవాడ మేత్రాణులు శ్రీ శ్రీ శ్రీ మహాఘన.తెలగతోటి జోసఫ్ రాజారావు మరియు పుల్లూరు గురువు లతో సమిష్టి దివ్య బలిపూజ సమర్పించి స్వర్ణ జూబిలీ ఆశీర్వాదాన్ని అందిస్తారని గురుశ్రీ అనిల్ ఫ్రాన్సిస్ తెలియజేశారు.అలాగే 3వ తేదీన భీమవరప్పాడు, కోడూరు, చిన నందిగామ, పెద్ద గణపవరం, చిన్న గణపవరం, చంద్రాల వెల్వడం, కుంటముక్కల,చెవుటూరు గ్రామాల వారిచే 4వ తేదీ మైలవరం, కొత్త మంగా పురం, కొత్తగూడెం,పుల్లూరు, పుల్లూరు కాలనీ, పాత చంద్రగూడెం, కొత్త చంద్రగూడెం, దేవుని చెరువు గ్రామాల వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.5వ తేదీ రాత్రి 9 గంటలకు రెవ. ఫా. వినయ్ ఆధ్వర్యంలో వెల్లటూరు విచారణ వారిచే కోలాటం ప్రదర్శన ఉంటుందని తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే స్వర్ణ జూబిలీ మహొత్సవాలకు హారయ్యే విశ్వాసులందరికీ ప్రతిరోజు రాత్రి 9 గంటలకు ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. శాంతినగర్ (ఆర్ సి యం చర్చి గురు నివాస స్థలంలో)జరిగే జూబిలీ మహొత్సవాలకు సాధరంగా,సగౌరవముగా మైలవరం విచారణ కర్తలు గురుశ్రీ కె.అనీల్ ఫ్రాన్సిస్,మీడియా కో-ఆర్డినేటర్ పి.ప్రకాష్ మరియు జూబిలీ మహాత్సవ కమిటిలు వారు ప్రతి ఒక్కరిని ఆహ్వానించారు.

# మిని గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ప్రకటన జారీ దరఖాస్తులకు షెడ్యూల్ విడుదల..




**గూడూరు,మే 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి .డి.ఏ, యానాదులు), నెల్లూరు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గూడూరు గాంధీనగర్ లోని మిని గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు ప్రవేశాలకు ప్రకటన వెలువడినట్లు ఐ.టి.డి.ఏ. ( యానాదులు) నెల్లూరు ప్రాజెక్టు అధికారిణి డా. రాణి మందా , కన్వీనర్ ప్రిన్సిపాల్ రవిక్రాంత్,ప్రధానోపాధ్యాయురాలు మేరీ ప్రియత లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయశారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.1వ తరగతి నుండి 7 వ తరగతి వరకు ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు, ప్రకటన జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, తాడేపల్లి, గుంటూరు వారు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం గూడూరు మండలము నందలి, ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాల, గూడూరు (బాలికలు) నందు మండలం యూనిట్ గా 1వ తరగతి లో ప్రవేశం కొరకు మరియు 2 నుండి 7 వ తరగతి వరకు మిగిలి వున్న ఖాళీలకు అర్హులైన గిరిజన విద్యార్థినులు కోరబడుచున్నవన్నారు.ఖాళీల వివరములు మే-రకు 1 వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఖాళీల వివరములు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ మిని గురుకుల పాఠశాల, గూడూరు (బాలికలు) 1వ తరగతి -30, 2వ తరగతి -18, 3వతరగతిసీట్లు -24, 4వతరగతి -10, 5వ తరగతి -8, 6వతరగతి -2 సీట్లు ఉన్నాయన్నారు. ఎంపిక ప్రక్రియ, లాటరీ ద్వారా చేయబడుతుందన్నారు.. గూడూరు మండలము నందలి ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాల, గూడూరు (బాలికలు) నందు మండలం యూనిట్ గా తేది: 05-05-2024 నుండి 25- 05-2024 వరకు దరఖాస్తులను సమర్పించవచ్చు అన్నారు. మరిన్ని వివరములకు ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ మినీ గురుకుల పాఠశాల, గూడూరు (బాలికలు) హెడ్ మాస్టర్/ వార్డెన్ (6305315540, 9381646790) ని సంప్రదించగలరని తెలియజేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న వరుపుల సాయి తర్షిత్

● రాచపల్లిలో ఘన స్వాగతం అమ్మను గెలిపిస్తాం అంటూ భరోసా





**ప్రత్తిపాడు,మే 1 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ఆశయ సాధనలో భాగంగా నియోజక వర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేయుచున్న తన తల్లిగారు వరుపుల సత్య ప్రభ రాజా గెలుపు కోసం తనయుడు వరుపుల రాజా వారసుడు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,యువ కిషోరం సాయి తర్షిత్ ప్రత్తిపాడు మండలం, రాచపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.టిడిపి శ్రేణులు సాయి తర్షిత్ ఘన స్వాగతం పలికారు.అడుగడుగున మహిళలు వారింటికి స్వాగతం పలుకుతూ, పూలు చల్లుతూ, హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు.. అమ్మని గెలిపించే బాధ్యత మాది అంటూ తర్షిత్ కి హామీ ఇచ్చారు.యువకులు తర్షిత్ తో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు అంతా రాజన్న వారసుడు వచ్చాడు అంటూ నినాదాలుతో ప్రచారం హోరెత్తించారు... ప్రచారంలో భాగంగా తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని, సైకిల్ కి ఓటు వేయాలి అని ఓటర్లను కోరారు.స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ బుద్ధరాజు గోపి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెదేపా,జనసేన,బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# వై.సి.పి.అభ్యర్థుల విజయం కోసం బి. సి .నేత బోట్లా ప్రచారం..



**కందుకూరు,మే 1 (వార్తాప్రభ) :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వి. విజయసాయి రెడ్డి ,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి బుర్రా మధు సుధన్ ల గెలుపును కాంక్షిస్తూ ఉలవపాడు మండలం కరేడు మేజర్ పంచాయతీ లో ప్రచారం లో పాల్గొని ప్రసంగిస్తున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జి, ఉమ్మడి ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఛైర్మన్ బొట్లా రామారావు ప్రచారం నిర్వహించారు.వీరితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకరరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ, కందుకూరు రూరల్ మండలం పార్టీ మాజీ కన్వీనర్ పువ్వాడ రమణయ్య స్థానిక గ్రామ పార్టీ కన్వీనర్ సీతా రెడ్డి, ఎంపీటీసీ కసుకుర్తి సుందరమ్మ, నాయకులు పరంధామరెడ్డి, మధురెడ్డి, రామకృష్ణ, కోటేశ్వర రావు తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

# లోకేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు




**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు(మేడే) నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక పెద్దమార్కెట్ లోని ఫౌండేషన్ కార్యాలయంలో కార్మిక పతాకం ఎగురవేసి కార్మికులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా, జనసేన కూటమి మేనిఫెస్టోలో కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. రాబోయే కూటమి ప్రభుత్వంలో కార్మికులకు సమన్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ ఏర్పాటు చేసిన బిర్యానీ అన్న ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్ ద్వారా 727వ రోజు పేదలకు పంపిణీ చేశారు.అలాగే బాటసారులకు గ్లూకోజ్, డ్రింకు బాటిల్స్, చల్లని పానీయాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కర్రి వీరబాబు, మండపాక నాగబాబు, అడపా జగదీష్, కార్మికులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూకు శ్రీ గణేష్ దుర్గా రావులమ్మ తల్లి రిక్షా సంఘం మద్దతు



**జగ్గంపేట,మే 1 (వార్తాప్రభ) :** జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జగ్గంపేట మూడు చక్రాల లోడ్ రిక్షాల శ్రీ గణేష్ దుర్గా రావులమ్మ రిక్షా సంఘం ప్రెసిడెంట్ పిల్లి అప్పారావు, సెక్రటరీ పాలిక దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు మద్దతు తెలియజేసి టిడిపి పార్టీ కండువాలు కప్పుకున్నారు.రేపు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం నాడు కార్మికుల కోసం అహర్నిశలో పనిచేసిన నాయకుడు జ్యోతుల నెహ్రూ అని ఆయనను గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఈరోజు మేము ఆయనకు మద్దతు తెలియజేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం, వైభోగుల కొండబాబు యాదవ్, కొత్త కొండబాబు,నేదురి గణేష్, సంగిరెడ్డి రమేష్, రిక్షా యూనియన్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన బొమ్మిడి నాయకర్



**నరసాపురం,మే 1 (వార్తాప్రభ) :** జనసేన కూటమి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలు ఆయనకు హరతులిచ్చి పూలవర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం నర్సాపురం పట్టణంలోని 22 వార్డులో నాయకర్ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు చోట్ల వృద్దులు, దివ్యాంగులు నాయకర్ ని ఆప్యాయంగా పలుకరిస్తూ విజయం నీదేనని ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ నర్సాపురం నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరణ మరువలేమన్నారు. తనను కుటుంబ సభ్యుడిలా అభిమానిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు పైన, పార్లమెంట్ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు బిజెపి గుర్తు కమలం పైన వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీ అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ సమ-స్యలు పరిష్కరిస్తానని మాటిచ్చారు. నాయకర్ విజయాన్ని కాంక్షిస్తూ మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, తెదేపా నియోజకవర్గ ఇంచార్జి పొత్తూరి రామరాజు, తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి రామ్మోహన్ నాయుడు, చాగంటి చిన్నా, నాయకర్ కుటుంబ సభ్యులు సునీతా, సునీల్, విశాలాక్షి, శ్రీయలు వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.

# వందశాతం ఉత్తీర్ణతతో శ్రీ సాయిరాం హైస్కూల్ ప్రగతి

## విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 1 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన శ్రీ సాయిరామ హైస్కూల్ విద్యార్థులు 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను అభినందించి, ఆశీర్వదించి,ఆంగ్ల నిఘంటువులను శాసనసభ్యులు అరికపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభా కనబర్చి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను అని,100 శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం అని,ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యం దిశగా అడుగులు వేసి లక్ష్యాన్ని చేరుకోవాలని,క్రమశిక్షణ, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి లేదు అని,ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతరం అని,మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని తల్లిదండ్రులకు,సమాజంకు ఉపయోగపడేవిధంగా ఉండలని,తల్లిదండ్రులకు, సమాజంకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,కరస్పాండెంట్ సత్యం గుప్తా మరియు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మ్యానిఫెస్టో మహిళలకు వరం

## మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణ



**పొదలకూరు మే 01 (వార్తాప్రభ)** ఎన్డీఏ కూటమిలో భాగంగా టిడిపి విడుదల చేసిన మ్యానిఫెస్టో మహిళలకు వరంలాంటిందని పొదలకూరు టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణ అన్నారు. పొదలకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ మాట్లాడుతూ టిడిపి విడుదల చేసిన మ్యానిఫెస్టో మహిళలకు వరంలాంటిదని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ లను ఇవ్వడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18 వేలు ఇస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ మహిళలకు ఇటువంటి పథకాలు ఇవ్వలేదని తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టో లోని పథకాలు మహిళలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ విజయం కోసం బాలింగ్ గౌతమ్ గౌడ్ ఇంటింటి ప్రచారం

**శేరిలింగంపల్లి,మే 1 (వార్తాప్రభ)**:హఫీజ్ పేట్ 109 డివిజన్ ఇన్చార్జి బాలింగ్ గౌతమ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో డివిజన్ లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేస్తూ,కాసాని జ్ఞానేశ్వర్ కి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ప్రజలకు విన్నవించుకోడం జరిగింది. శేరిలింగంపల్లి ప్రజలు బీ ఆర్ ఎస్ వైపే ఉన్నారని కచ్చితంగా కాసానిజ్ఞానేశ్వర్ గెలుపు తథ్యం అని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాళ్ల హరీష్ రావు,లక్ష్మారెడ్డి,మిద్దెల మల్లారెడ్డి,బాబు మోహన్ మల్లేష్,రామకృష్ణ గౌడ్,వేణు జాగృతి,పవన్ గౌడ్,జనార్దన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ గౌడ్,బాబు గౌడ్,జమీర్, సాబీర్,షబానా,సురేష్,గోపాల్, గణేష్ రెడ్డి,రాజు, సాయి,ఈశ్వర్,సాయి,సురేష్, రవి,వీర రెడ్డి ,వెంకన్న, కార్యకర్తలు,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం : కె.పీ. విశాల్ గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 01 (వార్తాప్రభ)** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా, ఎస్ వి కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్,ఐ డి ఎ జీడిమెట్ల లో ఏ ఆర్.లైఫ్ సైన్సెస్, యూనిట్ – 2, లొ ఐ ఎన్ టి యు సి జెండాను బుధవారం కార్మికుల యూనియన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశాల్ గారు మాట్లాడతూ... కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు, వారి శ్రేయస్సుకు పాటుపడతానని, కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, కార్మికులకు మేడే శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి వి.తనింద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి యం.గోవర్ధన్, ఆర్.కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి పి. కృష్ణ, టి.రామ్మూర్తి, కోశాధికారి యం.సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ,మాద రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, యం.డి.రషీద్, జిట్ట రామేశ్వర్ రెడ్డి, ఉరడి మల్లికార్జున్, కారింగుల నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఏం.పి. అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

## – బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను మెదక్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ మంచి నాయకుడని, గొప్ప సేవాభావం కలిగినవాడని, ప్రజల పట్ల అంకితభావం కలవాడన్నారు. గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, బడుగు బలహీన వర్గాల పట్ల ఆశాజ్యోతి గా వెలుగొందుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలంటే బీసీ బిడ్డ అయిన నీలం మధు అన్నను భారీ మెజారిటీతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు గెలిపించుకోవాలన్నారు. మంచి వ్యక్తిని ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుందని, మన బిడ్డల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని, అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మన నీలం మధు ను గెలిపించాలని మెదక్ ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయి మాట్లాడుతూ ఒక బడుగు బలహీన వర్గ, సామాన్య కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన బీసీ బిడ్డకి బి ఫామ్ వచ్చినందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అందరూ ఏకమై అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. అదేవిధంగా శేర్లింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థులను అగ్రవర్ణాల అధిపత్యములో నడుస్తున్న పవర్ పాలిటిక్స్ గెలుపు బాటలో నడిచి అధికారం మనం సాధించాలని, అందుకోసం మన ఓటు మనకి నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కృష్ణ,సీనియర్ జర్నలిస్ట్, సంఘం ప్రధాన కార్యదర్శి ఏపీ తెలంగాణ వెంకటేష్ ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక విద్యార్థి విభాగ అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, బీసీ ఐక్య వేదిక శేర్లింగంపల్లి ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్, కృష్ణ, మియాపూర్ డివిజన్ బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు సరోజనమ్మ, బీసీ మహిళా కార్యదర్శి వెంకటలక్ష్మి, కొండాపూర్ బీసీ సంఘం అధ్యక్షులు మక్బుల్ బాయ్, బీసీ ఐక్యవేదిక సలహాదారులు నారాయణ రావు, వెంకటేష్ ముదిరాజ్, రాజేష్ యాదవ్, నాగరాజు గౌడ్, ఈసీ ఎస్టీ మైనార్టీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ కి గెలిపించుకుంటామని నినాదాలు చేశారు.

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు .

## విక్రమ్ అన్న గెలుపు ద్వారా జగనన్నను ఆశీర్వదిద్దాం

**చేజర్ల మే 01 (వార్తాప్రభ)** కులం మతం పార్టీ లతో సంబంధం లేకుండా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం



సాయంత్రం చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వేణుంభాక విజయ సాయి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ స్థానిక గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ముఖ్య అతిథులుగా విజయభాస్కర్ రెడ్డితో పాటు చేజర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ పేదల కొరకు మరల ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఓటరు కృషి చేయాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని అదే క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రచారంలో విజయ భాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా నాగులవెలటూరులో ప్రజల నుండి విశేష స్పందన కనపడింది. పెత్తందారులు ఒక వైపు ఉన్న గ్రామంలోని ఎస్సీ బీసీ లందరూ విక్రమ్ అన్నకు తోడుగా జగనన్నకు జై కొడుతున్నారు. మేము సైతం విక్రమ్ అన్న గెలుపులో భాగస్వామ్యం అవుతామని తద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామని నాగులవెల్లటూరు గ్రామస్తులు మే 13 కు మేం సిద్ధమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతి నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి దౌపాటి రవీందర్ నాయుడు నోటి సుందర రామిరెడ్డి పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తేళ్ల శేఖర్ రెడ్డి అల్లంపాటి చిరంజీవి రెడ్డి బుర్రా మస్తాన్ రెడ్డి పూనూరు రామ మనోహర్ రెడ్డి బోయిళ్ళ మాలకొండా రెడ్డి మాలపాటి పెంచల రెడ్డి కర్న వెంకటేశ్వర్లు రెడ్డి పలసాని ఈశ్వర్ రెడ్డి ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్ ఉడతా రత్తయ్య బోరిగర్ల రామచంద్రయ్య జయరామయ్య కొడతా కిషోర్ శ్రీకాంత్ శివ మరియు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో సందడి చేసిన ప్రముఖ సినీ యాంకర్ సుమ కనకాల



**కూకట్ పల్లి, మే01(వార్తాప్రభ):** అక్షయతృతీయ ను పురస్కరించుకుని బుధవారం ది చెన్నై షాపింగ్ మాల్ లో బంగారు ఆభరణాల కొనుగోలుపై ఫ్లాట్ 8 శాతం వి.ఏ చార్జెస్ మాత్రమే వర్తిస్తాయని యాంకర్ సుమ తెలిపారు. మార్కెట్లోనే రకాల డిజైన్లతో మహిళలను ఆకట్టుకునే విధంగా అద్భుతమైన నూతన కలెక్షన్లను ది చెన్నై షాపింగ్ మాల్ కు సంబంధించిన 20 షో రూమ్లలో అందుబాటులోకి తీసుకొని వచ్చాయని వారు అన్నారు. ఇతర సమయాలలో బంగారు ఆభరణాలపై 1 నుండి 11శాతం వి.ఏ చార్జెస్ వర్తిస్తాయని దాని కంటే ఒక్క శాతం ఎక్కువ తీసుకున్న వినియోగదారులు కొన్న బంగారాన్ని ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.

# గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



**కుత్బుల్లాపూర్ మే 01 (వార్తాప్రభ)** బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా సుభాష్ నగర్ డివిజన్, సూరారం కాలనీలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా బుధవారం 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు గడపగడప కి బిఆర్ఎస్ కార్యక్రమం లో పాల్గొని కార్యకర్తలతో కలిసి కారు గుర్తుకు ఓటువేసి లక్ష్మరెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర నాయకులు డాక్టర్ హుస్సేన్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, డివిజన్ జనరల్ సెక్రెటరీ శివాజీ, డివిజన్ యువ నాయకులు గుడిమెట్ల సోమశేఖర్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప ప్రెసిడెంట్ శివ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, పద్మ, అమృత, వరలక్ష్మి, పెద్దఎత్తున స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్,మే,01:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిఅంబేద్కర్ నగర్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, హాజరయ్యారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కన్నయ్య రాజు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మారగోని వెంకటేష్, వంశరాజ్ మల్లేష్, రవికుమార్, గడ్డం శ్రీను,యేసు,రాజు, వెంకటాద్రి, సుధాకర్, రాంబాబు, మోహన్, నరేష్, సాయి, నాగబాబు, భాను శంకర్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

**జవహర్ నగర్,మే,01:(వార్తా ప్రభ)** మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం బుధవారం రోజు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, హాజరయ్యారు . ఈ సమావేశంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం జరుగుతున్న తీరు, రానున్న 10 రోజులు చేయనున్న ప్రచారం, ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా సమాయత్త పరచడం, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లడం తదితర అంశాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ నాయకులు మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేటలో టిడిపి నేతలు ఇంటింట ప్రచారం



**అనుమసముద్రంపేట మే 01 (వార్తాప్రభ)** టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిల ఆదేశాల మేరకు టీడీపీ



మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు పర్యవేక్షణలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఏఎస్ పేట మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట సర్పంచ్ షేక్ జిలాని భాష ఏఎస్ పేట బిట్–1 ఎంపీటీసీ భర్త మునీర్ బిట్ –2ఎంపీటీసీ భర్త షేక్ అఫ్జల్ మాజీ కో ఆప్షన్ షేక్ ఖాదర బాషా మాజీ సర్పంచ్ షేక్ డా ఖాజ మియా నీలం గోవిందయ్య సయ్యద్ మహబూబ్ బాషా 1వ వార్డు సభ్యులు షేక్ మస్తాన్ ఉంగరాల కాలేషా షేక్ యస్దాని భాష సయ్యద్ రఫీ షేక్ నజీర్ అహ్మద్ మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్ షఫీ అస్మత్ షేక్ కలాం షేక్ రహమత్ నవాజ్ సయ్యద్ షకిల్ సయ్యద్ జాకీర్ షేక్ జంషీద్ లాహేక్ జన్నత్ హుస్సేన్ సుబహని అస్లం అర్షద్ షేక్ వసీం షేక్ ఫరీద్ షేక్ రహమత్ బాషా సలీం ఐతెలుగుదేశం జనసేన భాజపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతిరాత శిక్షణా శిబిరం ప్రారంభం



**కుత్బుల్లాపూర్ మే 01 (వార్తాప్రభ)** : మేడే సందర్భంగా పే బ్యాక్ టు ది సొసైటీ, అంబేడ్కర్ సేవా సమితి తరుపున బ్లాక్ బోర్డ్ , నోట్ బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రి నీ జగద్గిరిగుట్ట, పాపిరెడ్డి నగర్ లోని జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ కి స్పాన్సర్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా పే బ్యాక్ టు ది సొసైటీ ప్రెసిడెంట్ పీతల కుమార్ మాట్లాడుతూ వేసవి కాలంలో చేతిరాత నిపుణుడు వంపు. మల్లయ్య ప్రారంభించిన చేతిరాత శిక్షణా శిబిరం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అని, విద్యార్థులకు పెయింటింగ్, కలరింగ్, పజిల్ సాల్వింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధికి పాల్పడడం అభినందనీయం అని అన్నారు. అనంతరం చేతిరాత నిపుణుడు వంపు. మల్లయ్య ను అభినందించారు.

# కాంగ్రెస్స్ పార్టీ హామీ ఇస్తే చేసి చూపిస్తుంది

## వైస్సార్సీపీ– టీడీపీ దోందూ దోందే

## – మైలవరం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్



**ఇబ్రహీంపట్నం మే 01 (వార్తా ప్రభ ప్రతినిధి)**: – కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పక అమలు చేసి చూపిస్తుందని, రాష్ట్రంలో ప్రజలను మోసగించడంలో టిడిపి వైసిపి దొందు దొందే అని తెలిపారు మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్ర కిరణ్. బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగాషమండల పరిధిలోని కొటికలపూడి,దాములూరు,చిలుకూరు,దొనబండ,కాచవరం కేతనకొండ, మరియు మూలపాడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్స్ ఇచ్చే 9 గ్యారెంటీ లో మహిళల కు సంవత్సరానికి లక్ష రూపాయలు అందిస్తామన్నారు,ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, చిలుకూరులో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ కు ప్రజల నుంచి ఆదరణ లభించింది. ప్రధాని మోడీ గుప్పెడు మట్టి చెంబు నీళ్లు తీసుకువచ్చి ఆంధ్ర ప్రజలను మోసం చేస్తే బాబూ,జగన్ బీజేపీ తో జత కట్టి ప్రజలను మోసం చేస్తారా అని ప్రశ్నించారు. మతతత్వ పార్టీ బీజేపీ,వైసీపీ టీడీపీ లను ఈ ఎన్నికల్లో చిత్తుగ ఓడించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో సర్పంచ్ గొంది సురేష్, దొప్పలపూడి శ్రీనివాసరావు,చింతల శివ, బాషా, లింగాల పార్వతి, బేబీ , మల్నిడు యలమందరావు కాంద్రకొండ అప్పారావు,అక్కల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ ముందు అద్భుతమైన అరుదైన రికార్డు.. మరి సాధ్యమేనా

భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో తండ్రీ కొడుకులు సీఎంలు కావడం అత్యంత అరుదు. మహారాష్ట్రలో శంకర్ రావు చవాన్- అశోక్ చవాన్, జమ్ముకశ్మీర్ లో షేక్ అబ్దుల్లా, ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, ఒడిసాలో బిజూ పట్నాయక్- నవీన్ పట్నాయక్, యూపీలో ములాయం సింగ్ యాదవ్-అఖిలేశ్ యాదవ్, కర్ణాటకలో దేవెగౌడ-కుమారస్వామి, తమిళనాడులో కరుణానిధి-ఎంకే స్టాలిన్ మాత్రమే ఇలాంటి రికార్డును అందుకున్నారు. ఏపీ సీఎంగా పగ్గాలు చేపట్టి 2019లో వీరి జాబితాలో చేరారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి.ఏపీ సహా పలు రాష్ట్రాల్లో తండ్రీ కొడుకులు సీఎంలు అయిన ఉదంతాలు పైన చూశారు కదా. అయితే, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం తండ్రిలాగానే సీఎం అయిన ఘనత మాత్రం ఒక్క వైఎస్ జగన్ కే సొంతం. ఉమ్మడి ఏపీలో పలువురు సీఎంల కుమారులు చురుగ్గా వ్యవహరించినా.. వారెవరూ తదనంతరం సీఎంలు కాలేదు. అయితే, తండ్రి అకాల మరణం అనంతరం రాష్ట్ర విభజనకు ముందే సొంత పార్టీని పెట్టుకున్న జగన్.. 2014లో విభజిత ఏపీకి సీఎం అయ్యే చాన్స్ ను కొద్దిలో కోల్పోయారు. 2019లో మాత్రం ఘన విజయం సాధించారు.నేషనల్ కాన్ఫరెన్స్ వ్యవస్థాపకుడు షేక్ అబ్దుల్లా మరణం తర్వాత ఆయన కుమారుడు ఫరూక్ వెంటనే సీఎం అయ్యారు. అయితే, ఫరూక్ కుమారుడు ఒమర్ అబ్దుల్లా కూడా సీఎంగా పనిచేశారు. వీరి మూడు తరాల వారూ సీఎంలు అయ్యారు. అయితే, ఫరూక్ పలుసార్లు సీఎం అయినా షేక్ అబ్దుల్లా తర్వా వరుసగా రెండు సార్లు ఆ పీఠంపై కూర్చోలేకపోయారు. మహారాష్ట్రలో చవాన్ లు, ఒడిశాలో పట్నాయక్ లు, యూపీలో ములాయం-అఖిలేశ్, కర్ణాటకలో దేవెగౌడ-కుమారస్వామి ఇలా ఎవరూ వరుసగా రెండు సార్లు సీఎంలు కాలేదు. కానీ, ఏపీలో జగన్ ముందు మాత్రం ఈ అరుదైన రికార్డు నిలిచింది.ఉమ్మడి ఏపీలో 2004లో బంపర్ మెజారిటీతో వైఎస్ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. 2009లోనూ ఆయన ఒంటిచేత్తో పార్టీని గెలిపించారు. వరుసగా రెండోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అయితే, జగన్ ఆ వెంటనే విభజిత ఏపీలో (2014) ఎన్నికలను ఎదుర్కొన్నా అధికారంలోకి రాలేకపోయారు. 2019లో గెలిచిన ఆయన 2024 ఎన్నికల్లోనూ పవర్ చేజిక్కించుకుంటే వరుసగా రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి తండ్రి రికార్డును సమం చేస్తారు. ఎవరికీ సాధ్యం కాని ఘనతనూ అందుకుంటారు. మరి ఇలా జరుగుతుందా? లేదా? తెలియాలంటే జూన్ 4 వరకు ఆగాల్సిందే.

## ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే ఆనం రావాలి



**ఏ.ఎస్ పేట మే 01 (వార్తాప్రభ)** మండల పరిధిలోని శ్రీకొలను గ్రామంలో మాజీ మంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారంలో ఆనం కైవల్య రెడ్డి బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఆనం రామనారాయణరెడ్డి పెద్దపేట వేశారని అభివృద్ధి పథంలో ఆత్మకూరుని నిలబెట్టారని తిరిగి మరల ఆయనను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని టిడిపి జనసేన బిజెపి కోట మీ అభ్యర్థి అయిన ఆయనను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు వివరించడం జరిగినది. ఈ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతంగా తీర్చిదిద్దుతారని భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ప్రజల భవిష్యత్తుకు అవసరమని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటింటికీ ఉపాధి జైభారత్ పార్టీ లక్ష్యం

- యువతకు ఉపాధి
- మహిళకు కుటీర పరిశ్రమ
- ఆర్థిక నేరగాళ్లకు పశ్చిమలో చోటివ్వొద్దు
- జైభారత్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటింటికీ ఉపాధి జై భారత్ పార్టీ లక్ష్యమని జై భారత్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. యువతకు ఉపాధి, మహిళకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు తమ పార్టీ కట్టుబడి ఉందని, దీనిపై అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని పోతిన రాము చెప్పారు. విజయవాడ పశ్చిమలో ఆర్థిక నేరగాళ్లకు చోటివ్వొద్దని ఆయన పిలుపునిచ్చారు. జై భారత్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు బుధవారంపెజ్జోనిపేట, పూర్ణనందంపేటలో బ్యాటరీ టార్చ్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటంటికీ తిరిగి, మహిళలతో, యువకులతో ఆయన నేరుగా మాట్లాడుతున్నారు. అన్ని ప్రాంతాల్లో కూడళ్లలో ప్రజలనుద్దేశించి పోతిన రాము మాట్లాడుతూ, తమ జైభారత్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా చట్టసభలకు పంపితే, పశ్చిమ సమస్యలపై పోరాడతానని, అసందర్భ ప్రేలాపనలు మాని అందరూ ప్రజాసమస్యలపై అర్థవంతమైన చర్చలు చేసేలా జేడీ లక్ష్మీనారాయణ ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. స్థానికతకే ప్రాధాన్యం - బ్యాటరీ టార్చ్ తోనే వెలుగు విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్థిక నేరగాళ్లకు చోటివ్వొద్దని పోతిన వెంకట రామరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. తాను నిరంతరం నియోజకవర్గంలో ఉండి, స్థానికంగా అందుబాటులో ఉంటానని పోతిన రాము హామీ ఇచ్చారు. ఎక్కడి నుంచో వచ్చిన వారిని గెలిపిస్తే, సమస్యల పరిష్కారానికి మనమే అక్కడికి పోయి వాళ్ళనే ప్రాధేయపడాల్సిన దుస్థితి ఓటర్లకు కలుగుతుందన్నారు.

## 48 వ,డివిజనులో ఎన్డీయే కూటమి అభ్యర్థుల అత్యంత మెజార్టీతో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

- పశ్చిమ ఎమ్మెల్యేగా సుజనాను, ఎంపీగా కేశినేని చిన్నిని గెలిపించండి
- 48వ డివిజన్ లో సుజనా తనయుడు జనార్థన్ ఇంటింటి ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి వై. సుజనా చౌదరిని ,విజయవాడ ఎంపీగా కేశినేని శివనాద్ (చిన్ని)ని గెలిపించాలని బిజెపి పశ్చిమ అభ్యర్థి సుజనా చౌదరి తనయుడు యలమంచిలి జనార్ధన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఐతే నగర వ్యాప్తంగా ఈ డివిజనులో ఎన్డీయే కూటమి అభ్యర్థుల అత్యంత మెజార్టీతో బుధవారం 48 వ డివిజన్ లో గెలుపే లక్ష్యంగా నిరంతరం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో డివిజన్లో జనార్ధన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నామని తన పర్యటనలో డివిజన్ ప్రజలు తెలియజేశారని అన్నారు. అందుకే ప్రజలు మార్పును కోరుతున్నారని, చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. తొలుత డివిజన్ లో ఇంటింటి ప్రచారానికి వచ్చిన జనార్ధన్, ఆయన కుటుంబ సభ్యులకు తెలుగు దేశం మహిళా నాయకురాలు పేరా బత్తుల రాజేశ్వరి హారతి ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బోయళ్ల కృష్ణ ,మద్దినేని చెంచయ్య, బెవర జోగేష్ ,ఎస్కే సుభాని, ఎస్కే నాగూర్, ఎస్కే కాజా, పొన్నాడ రాము, నెర్జీ రామారావు, నెర్జీ పోలయ్య ,లింగిబెవర వాసు, గర్రె శ్రీను, పిళ్లా బాలాజీ, అడ్డూరి శంకర్, పిళ్లా సాయి, ఎస్కే నూర్మి , తెలుగు మహిళా నాయకులు ఇలిపిళ్ల లక్ష్మి , వీర్ల వెంకట రమణమ్మ ,దాసరి నాగమణి, బొంత సీత, లింగం వాణి, జనసేన నాయకులు వేవిన నాగరాజు, బీజేపీ నాయకులు దేవిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులారా మన బిడ్డల భవిష్యత్ కోసం ఆలోచించి ఓటు వేయండి..

- కుల వివక్ష వ్యతిరేక ప్రచార చైతన్య సంఘం (కే వి పి సి ఎస్) బాటలో నడుద్దాం
- దళితరత్న పరిశపోగు రాజేష్ పిలుపు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దళితులారా మన బిడ్డల భవిష్యత్ కోసం ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటయ్యాలని దళిత రత్న పరిశపోగు రాజేష్ పిలుపునిచ్చారు. ఓటు వేసేముందు గతంలో జరిగిన దళిత డాక్టర్ సుధాకర్ నడిరోడ్డున హింసించి పోలీసులతో కొట్టించి చంపిన జగన్ ప్రభుత్వానికా? కోడికత్తి కేసులో నిందితుడ్ని ఐదు సంవత్సరాలు జైల్లో పెట్టిన వైసీపీ ప్రభుత్వానికా.... దళితులకు కేటాయించిన 27 పథకాలను రద్దు చేసిన జగన్ ప్రభుత్వానికా?అంబేద్కర్ విదేశీ విద్యను పేరు మార్చినందుకా? ఎందుకు వైసీపీ కి ఓటెయ్యాలో ఆలోచించాలని ఆయన హితవు పలికారు.దళిత డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేసి నేనే చంపాను అన్న జగన్ ప్రభుత్వానికా? మెడికల్ సీట్లో రిజర్వేషన్ రద్దుకు ప్రయత్నించిన జగన్ ప్రభుత్వానికా? దళిత జడ్జి రామకృష్ణ మీద దాడి చేసిన వారి ప్రభుత్వానికి ఓటేద్దామా? నాసిరకమైన మద్యమాన్ని మన ఆరోగ్యం పాడు చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? ప్రతి సంవత్సరం జనవరి నెల జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానని చెప్పిమాట తప్పిన ఈ ప్రభుత్వాని మద్యపానం పూర్తిగా రద్దు చేసి ఓటు అడుగుతాను అని చెప్పిన ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? సన్న బియ్యం రేషన్ గా ఇస్తానని చెప్పిన ప్రభుత్వానికి ఓటేద్దామా? ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు వాడుకున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటేద్దామా? ఎస్సీ చట్టాన్ని దుర్వినియోగం చేసి స్టేషన్ బెయిల్ ఇవ్వమని చెప్పిన ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? డాక్టర్ అచ్చన్న చనిపోవడానికి వైసిపి ప్రభుత్వం కారణమైన గవర్నమెంట్ కు ఓటేద్దామా? ఎస్సీ కార్పొరేషన్ ఒక్క లోన్ ఇవ్వని ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా ?మాస్క్ పెట్టుకోలేదని చీరాలలో కిరణ్ పోలీసులు కొట్టి చంపిన ప్రభుత్వానికి ఓటేద్దామా? తాడిపత్రి దళిత సిఐ ఆత్మహత్య కారణమైన ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? కల్తీ మద్యం అమ్ముతున్న జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికి ఓటు వేద్దామా? నంద్యాల జిల్లా అబ్దుల్ సలాం ఆత్మహత్యకు కారణమైన ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? జగన్ మేనిఫెస్టోలో దళిత పథకం ఒకటైన చర్చని ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? ఎస్సీ ఎస్టీలు పెళ్లి చేసుకుంటే పెళ్లిరోజు లక్ష రూపాయలు ఇస్తానని మాట తప్పిన ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? ఎస్సీలు చనిపోతే ఇన్సూరెన్స్ కింద ఐదు లక్షల రూపాయలు ఇస్తానని మాట తప్పిన జగన్ ప్రభుత్వానికి ఓటేద్దామా? క్రిస్టమస్ కానుక నిలిపివేసిన ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు బంద్ చేసిన జగన్ గవర్నమెంట్ కు ఓటేద్దామా? మన ఆస్తి మన భూమి పాస్ పుస్తకాల మీద జగన్ బొమ్మ అచ్చు వేసిన ఈ ప్రభుత్వానికి ఓటు వేద్దామా? మన ఆస్తిని అమ్మిన కొన్న రిజిస్టర్ ఆఫీస్ లో జిరాక్స్ కాపీలు మనకు ఇస్తారు మన ఒరిజినల్ స్టాంప్ పేపర్స్ గవర్నమెంట్ పెట్టుకున్న ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? దళితులకు ఉన్న పథకాలు తీసేసి మన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సంక్షేమ పథకాలకు వాడుతున్న ఈ ప్రభుత్వానికి ఓటేద్దామా? ఇవన్నీ నిజాలు కాదంటారా...అంటూ రాజేష్ ప్రశ్నించారు. దళితులారా ఒక్కసారి ఆలోచించండి మన పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయండి. దళితుల్లారా జై భీమ్ జై జగజ్జీవన్ రామ్ దళితుల ఐక్యత వర్ధిల్లాలంటూ కె వి పి సి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న పరి శపోగు రాజేష్ తమ జాతికి హిత వచనాన్ని ముందుంచారు.

## ప్రతి కార్మికుడికి అండగా ఉంటాం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు



**ఇబ్రహీంపట్నం మే 01 (వార్తా ప్రభ ప్రతినిధి):-** డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ లో వైయస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్-128) ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు హాజరయ్యారు. యూనియన్ జండా ఎగరేసి అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు మంచి జరిగేది కేవలం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మాత్రమే అని, ఎన్టిపిఎస్ లో ఉన్న కాంటాక్ట్ కార్మికులకు రెగ్యులర్ చేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు.వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ కార్మికులకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని.... గత ప్రభుత్వంలో కార్మిక సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. డాక్టర్ ఎన్టిపిఎస్ పరిధిలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులైజేషన్ కొరకు గత ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ముఖ్యకారణం అన్నారు. కనీసం అసెంబ్లీలో ఈ అంశం లేవనెత్తరలేదని మండిపడ్డారు. ఆయన కేవలం బూడిద దోచుకోవడంలో మాత్రమే దృష్టి సారించారని కార్మికుల కష్టాలను పట్టించుకోలేదని అన్నారు. తప్పకుండా కార్మికుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కుటుంబరావు, కార్యదర్శి శ్రీరాములు, ఏపీ వైయస్సార్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ జానీ షరీఫ్, కార్మికులు ఉష, నాగమల్లేశ్వరరావు, శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ అధ్యక్షునిగా సయ్యద్ కాలేషా నియామకం



**చేజర్ల మే 01 (వార్తాప్రభ)** మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి పర్యటనలో భాగంగా చేజర్ల మండలం పుట్టుపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ కాలేషాని చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షునిగా ప్రకటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య మరియు కొండ కోటేశ్వర్ రెడ్డి దాసరి హజరత్ లాలి వెంకటయ్య పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని భవిష్యత్తులో ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించే విధంగా ప్రజల తరపున పోరాటం చేయాలని మండల బిజెపి నాయకులు పార్టీలో చేరిన వారికి వివరించడం జరిగినది.



## కనిగిరి లో దూసుకెళ్తున్న సైకిల్

### వైసీపీ నుండి టిడిపిలోకి భారీ వలసలతో

### జయహో ఉగ్రన్న అంటున్న ప్రజలు



**కనిగిరి మే 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గంలో భారీ వలసల పర్వంతో కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి నియోజ కవర్గ ప్రజలు జయ జయ ధ్వానాలు పలుకుతున్నారు. పామూరు మండలం లో ఇప్పటికే భారీ స్థాయిలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు వైసీపీని వీడి టిడిపిలో చేరగా మంగళవారం సాయంత్రం జరిగిన చేరికలలో వైసీపీకి కోలుకోలేని భారీ షాక్ తగిలింది. పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు, మండల ప్రజలకు సుపరిచితులైన కీర్తిశేషులు షేక్ బాలే రంతు కుమారులు, పామూరు వైసిపి మండల ప్రచార దళ్ అధ్యక్షులు షేక్ షంషూర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా కోడి గుంపుల నాయబ్ రసూల్, చిలంకూర్ సర్పంచ్, వైసీపీ నాయకులు మలినేని శ్రీనివాసులు, ఉప సర్పంచ్ వెంకటనారాయణ తో కలిసి 40 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారందరికీ డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు, ఆర్ఆర్ రఫీ, షేక్ ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, తోట రవి, మాచర్ల రహిమాన్, పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, గంగరాజు యాదవ్ మండలంలోని టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య జయంతి



**గంపలగూడెం, మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గంపలగూడెం మండలంలో పెనుగొలనులో బుధవారం శిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్ట గాంధీగా పేరుపొందిన పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలవూలవేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న పుచ్చలపల్లి గొప్ప దేశభక్తిపరుడని, పార్లమెంట్లో కమ్యూనిస్టు పార్టీ ప్రతిపక్ష నేతగా పనిచేసే సమయంలో సైకిల్ పై వెళ్లి ఎందరికో ఆదర్శంగా నిలిచారని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో వూటుకూరు యజ్ఞకృష్ణ,దేవర అంజలి,వీసం రాం ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి అధికారం లోకీ రాగానే కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం

### మే డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



**ఇబ్రహీంపట్నం మే 01(వార్తా ప్రభ ప్రతినిధి):-** బుదవారం నాడు మే డే సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ జెండా ఆవిష్కరణ చేసి అందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. వీటి పి యన్ కార్మికులకు మాట ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని అన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం, కాంట్రాక్ట్ కార్మిక సంఘం వారు ఏర్పాటు చేసిన మే డే వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లో మాట్లాడుతూ చంద్రబాబు నాయిడు కాంట్రాక్ట్ కార్మికులకు 110 శాతం జీతాలు పెంచగా జగన్మోహనరెడ్డి కేవలం 20 శాతం మాత్రవేమే పెంచాలన్నారు.జగన్మోహనరెడ్డి తప్ప రాష్ట్రాన్ని పాలించిన నేతలంతా కార్మికులకు న్యాయం చేశారు.చంద్రబాబు నాయిడు అధికారం లోకి రాగానే వీటిపియస్ కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగాకార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

**కుత్బుల్లాపూర్ మే 01 (వార్తాప్రభ)** : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి నగర్ లోని ఆల్మేలా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐ ఎన్ టి యు సి జెండాను బుధవారం కార్మికుల యూనియన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్మెలో కంపెనీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాంతారావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామచందర్, సంయుక్త కార్యదర్శి మల్లికార్జున్, కార్యనిర్వాక కార్యదర్శి సురేష్, కోశాధికారి జయన్న, రాజు, కుమార్,చిన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భవానిపురం పి ఆర్ కే బిల్డింగ్స్ వద్ద ఎన్డీఏ కార్యాలయం ప్రారంభం



**విజయవాడ పశ్చిమ మే 1 : (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక భవానీపురంలోని పి ఆర్ కే బిల్డింగ్స్ వెనుక ప్రాంతంలో ఎన్డీఏ కూటమి కార్యాలయాన్ని బుధవారం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ ప్రారంభించారు. జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ,కో కన్వీనర్ సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యాలయం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి పశ్చిమ అభ్యర్థి వై .సుజనా చౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్డీఏ కూటమి కార్యాలయం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యాలయం నుంచి ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ఎన్డీఏ కార్యాలయ ప్రారంభోత్సవంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రజని, జనసేన రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్ గంజి పవన్ కుమార్, కృష్ణాజిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాజా నాయుడు, విజయవాడ నగర జనసేన సెక్రటరీ శనివారపు శివ, పెద్ద సంఖ్యలో జనసైనికులు ,వీర మహిళలు పాల్గొన్నారు.

# నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శ్రేణుల సమావేశం



**కీసర,నాగారం,మే,01:(వార్తా ప్రభ)** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మరియు కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి,హాజరవుతారని నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నాగారం మున్సిపాలిటీ నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీనాయకులు,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, గురువారం ఉదయం 10 గంటలకు సువర్ణ ఫంక్షన్ (రాంపల్లి క్రాస్ రోడ్స్) హాల్లో సమావేశానికి తప్పక హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,కోరారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలోఘనంగా మేడే ఉత్సవాలు



**జవహర్ నగర్,మే,01:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 138 వ మేడే సందర్భంగా కార్మికులందరు కలిసి జెండా ఆవిష్కరణ జరిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొయ్యాడా వెంకటేష్, అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, ఉపాధ్యక్షులు మరాఠి బాబు ఏ ఐ ఎఫ్ టి యు, జంట నగరాల అధ్యక్షులు ఎర్రల్లి మల్లేష్, రమణ రెడ్డి, రవి, వీరాస్వామి, తిరుపతి రెడ్డి,యాదగిరి, ఆర్. రాములు, టి.రమేష్, శివ నాయక్,సాయి కుమార్, లక్ష్మి, మహిళలు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కృష్ణా టీమ్



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేరళలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (కొట్టాయం) నిర్వహిస్తున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయం హ్యాండ్‌బాల్ (పురుషులు) పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయంకు చెందిన బృందం పయనమై వెళ్లిందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు తెలిపారు. ఈ బృందానికి తమ కళాశాల వ్యాయామ విభాగాధిపతి డీ హేమచంద్రరావు మేనేజర్‌గా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ బృందంలో తమ కళాశాలకు చెందిన కేబీ గిరిసుబ్రహ్మణ్యం, ఎం భర్గవ్‌కిరణ్, బీ సంతోష్‌కుమార్, వీ మద్దిశంకర్, కే సంగీత్‌కుమార్, పీ తేజీ, బీ గోపీ, డీఏఆర్ కళాశాలకు చెందిన కే సుకుమార్, టీ సంజయ్, ఏబీఎన్వీ నాగేంద్ర, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలకు చెందిన ఎన్ నాగశ్రీన్యాద్, పీ పుష్పరాజ్, బీ దుర్గారావు, వికాస్ కాలేజ్‌కు చెందిన ఎం మహేష్‌కుమార్, డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ కళాశాల నుంచి కే వెంకటేశ్వరరావు, కే తన్వజయ తదితరులు ఉన్నారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు పేర్కొన్నారు.

# గాయపడిన నగేష్ ని పరామర్శించిన జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురము మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనంతపురము రూరల్ పంచాయితీలో వైసీపీ నేతపై జరిగిన హత్యాయత్నంలో తీవ్రంగా గాయపడిన నగేష్ ని ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.

# రేపల్లె రూరల్ పంచాయతీలలో వై.ఎస్.ఆర్.సి.పి దే పై చేయి

■ అభ్యర్థికి చుట్టుప్రక్కల చుట్టరికంతో అదృష్టం తలుపుతట్టే ఛాన్స్.... ■ వాలంటీర్ల క్రమశిక్షణాయుతమైన సుతిమెత్తని వాగ్దాటి నడవడే పార్టీకి శ్రీరామరక్ష.... ■ సుడి తిరిగి డెల్టా అందిలాన్ని చాపకింద నీరులా కైవసం చేసుకోనున్న డాక్టర్ ఈవూరు గణేష్....



**చెరుకుపల్లి మే 1 (వార్తాప్రభ ప్రతినిధి ):–** తినబుట్టి ఉండి భూమీమ్మద ఏలాలని బ్రహ్మలికితం ఉంటే ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినను కళ్ళెదుటే యమగండాన్ని సైతం ఇట్టే సునాయాసంగా ఛేదించినట్లుగా....రానున్న రోజుల్లో ప్రజా బాగోగులు కొరకు ప్రజల కమ్మని ఆశీస్సులతో మనందరి స్నేహశీలి చిన్నా పెద్దా అంటూ తారతమ్యం లేకుండా యావన్మందికి తలలో నాలుకగా మెదిలే ఔదార్యపరులు ప్రముఖ వైద్యనిపుణులైన డాక్టర్ ఈవూరు గణేష్ కి ఈసారికి రేపల్లె సిగ్మెంట్ శాసనసభ్యులుగా ప్రజాసేవ చేసే అదృష్టం దరిదాపుగా వరించినట్లే. ఆయా పదవుల పెత్తందార్లు తప్పా ఓటర్లు మొత్తం ఇంచుమించుగా వై.కా.పార్టీ కే జై కొడుతూ మొగ్గు చూపుటంతో పాటు ఆరు నూరైనా మలి దఫా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి అధిరోహించబోతున్నారని రేపల్లె సిగ్మెంట్ ప్రజలు నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టినట్లు వాపోతున్నారు. రేపల్లె నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎందరెందరో శాసనసభ్యులుగా పోటీ చేసిన సంగతి యావన్మందికి విధితమే కాదా... అయితే డాక్టర్ ఈవూరు గణేష్ కి నియోజకవర్గమైన రేపల్లె చుట్టుప్రక్కల ఊళ్ళల్లో ఉన్న చుట్టరిక బలం మరెవ్వరికీ లేదనటంలో ఎలాంటి సందేహమే లేదు. దీనికి తోడు నవరత్నాలు సృష్టికర్త మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమపథకాలు రేపల్లె సిగ్మెంట్ లోని ఏ మారుమూలనున్న కుగ్రామాలల్లోని నివాసితులకు సైతం ప్రభుత్వ పథకాలను లబ్ధీ పొందని ఇల్లంటూ లేనేలేదు కాబట్టి ... ఈ రెండింటికి తోడు సిగ్మెంట్ లోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య పరంగా అనేక పర్యాయాలు బహు విధాలుగా దోహదపడిన సందర్భాలు బహుళం. ఇంతటి సద్గుణాలు మూకుమ్మడిగా కలిసి వరిస్తుండడంతో కడిగిన ఆణిముత్యంలా తిరుగు లేని మెజారిటీతో డాక్టర్ ఈవూరు గణేష్ విజయఢంకా మ్రోగించటానికి ఢోకా లేదంటున్న ప్రజావాణి.

# కార్మిక కర్షక పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## విజయవాడ పశ్చిమ వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్మిక పక్షపాతిగా నిలిచి అట్టడుగు వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు.... కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం.ప్రధాన. కార్యాలయంలో.



ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షులు విశ్వనాథ రవి ఆధ్వర్యంలోబుధవారం మే డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన షేక్ ఆసిఫ్ వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి గౌతం రెడ్డి ట్రేడ్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ , గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు లేనిదే దేశ అభ్యున్నతి సాధ్యం కాదన్నారు. కార్మికులు అభివృద్ధి సాధిస్తే ఆ దేశం అభ్యున్నతి సాధిస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్మికుల పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అట్టడుగు వర్గాలు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని అనేక రూపాలలో అండగా నిలుస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిని సాధించే దిశగా తీసుకెళ్లటానికి అవకాశం ఉంటుందన్నారు. కార్మికులందరూ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, జిల్లావక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్, జాతీయ యాదవ సంఘం అధ్యక్షులు లోక వెంగళరావు యాదవ్, కార్పొరేటర్లు కోటిరెడ్డి, చలపతిరావు,చైతన్య రెడ్డి, గుడివాడ నరేంద్ర, వైయస్సార్ టి యు సి రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మహరాజ్, వైయస్సార్ టి యు సి. రీజినల్ కోఆర్డినేటర్. నంబూరుప్రదీప్,నగర కార్యదర్శులు వినోద్,రుద్ర శంకర్, మధు,నాయకులుకరీముల్లా, ఖాన్, ప్రకాష్, సూర్య రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 42 డివిజన్ లో ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తనయుడు ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 వ,డివిజనులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి గౌరవనీయులైన యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) కుమారుడు యలమంచిలి నవీన్ మండుటెండలో అలుపెరగని ప్రచారం నిర్వహించారు. యువ నాయకులు వర్ధన్ , ప్రతి ఒక్క ఓటర్లను కలిసి ఎన్డీఏ కూటమి విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని )సైకిల్ గుర్తుకు ఎన్డీఏ కూటమి పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) కమలం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరు కలిసి చెప్పటం జరిగింది .అలాగే సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజు బిజెపి డివిజన్ అధ్యక్షుడు పగడాల కృష్ణ జనసేన పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరపతి సురేష మాజీ డివిజన్ అధ్యక్షురాలు యేదుపాటి వెంకటరమణి మరియు డివిజన్ కమిటీ తెలుగుదేశం ,బిజెపి, జనసేన ,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పోరాటాల ద్వారానే హక్కుల సాధన – సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేడే సందర్భంగా కొత్తగూడెం ఏరియా స్టోర్స్ లో 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఏరియా పిట్ కార్యదర్శి శ్రీనివాస్, కమల్ సీనియర్ నాయకులు సాంబమూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ చికాగో అమరవీరుల ప్రాణత్యాగాలతో నేడు ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పనిదినం వచ్చిందన్నారు. మేడే ఉద్యమ స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు అనేక హక్కులు సాధించిన విషయాన్ని నేటి కార్మికవర్గం గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎన్నో పోరాటాలతో ఎంతో మంది కమ్యూనిస్టు అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న హక్కులను నేటి బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి దేశవ్యాప్త కార్మికవర్గానికి కనీస హక్కులను దూరం చేయాలని నేటి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. వాటిని కార్మికులు సంఘటితమై తిప్పి కొట్టాలని, సింగరేణిలో నూతన బొగ్గు బాయిలు రావాలని సింగరేణి, కార్మికుల సంఖ్య పెరగాలని ఆయన ఆకాంక్షించారు. ఘన చరిత్ర గల ఏరియా స్టోర్స్ లో మొట్టమొదటిసారిగా ఏఐటీయూసీ జెండా ఎగరటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సుమారు 20 మంది సింగరేణి, డిఎల్ఆర్ కార్మికులు ఏఐటీయూసీ యూనియన్ లో సబిర్ పాషా సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జున్ రావు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి వీరాస్వామి, సందెబోయిన శ్రీనివాస్, ఏస్ నాగేశ్వర్ రావు, మురాద్, హీరలాల్, గుగులోత్ ప్రసాద్, వింజపురి వినయ్, దండ శ్రీనివాస్,సాగర్, సురేష్, లకవాత్ వెంకటేశ్వర్లు,సుబ్రమణ్యం,గావిని నాగరాజు, కుశన నరేందర్,వేముల నరేష్, మోయిన్, తతిదరులు పాల్గొన్నారు.

# పెనుమల్లిలోఎంపీ అభ్యర్థి డా.సింహాద్రి చంద్రశేఖర్



**పెడన మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బందరు పార్లమెంట్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింహాద్రి చంద్రశేఖర్ బుధవారం సాయంత్రం పెమమల్లి గ్రామంలో పర్యటించారు. అసెంబ్లీ అభ్యర్థి ఉప్పాల రాముతో పలువురు ప్రముఖులనుకలసి మద్దతు పలకవలసిందిగా అభ్యర్థించారు. ప్రముఖ రైతు వైసీపీ నాయకుడు గరికపాటి రాంబాబు నివాసంలో చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు.

# మేడే స్ఫూర్తి తో హక్కుల సాధనకై ఉద్యమిద్దాం-సిఐటియు




**మైలవరం: మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మేడే స్ఫూర్తి తో హక్కుల సాధనకై ఉద్యమిద్దామని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్ కార్మికులకు పిలుపునిచ్చారు.మైలవరం లోని సివిల్ సప్లై గోడౌన్, రైతు బజార్ మార్కెట్ ముఠా అడ్డ వద్ద,పంచాయతీ కార్యాలయం వద్ద,వెల్వడం,గణపవరం ఏరియాలో మరియు మైలవరం పట్టణం లోని సిఐటియు కార్యాలయం పలుచోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బానిసత్వ విముక్తి కై చికాగో మహానగరంలోని హే మార్కెట్ వద్ద కార్మికుల నెత్తుటితో ఎత్తిన ఎర్రజెండా ప్రపంచ నలుమూలల వ్యాపించి కార్మిక శక్తి గా మారిందన్నారు కార్మికులు తమ హక్కుల సాధనకోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కార్మికుల హక్కులకై , ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై , కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికుల పర్మనెంట్ కై , ఆటో , ముఠా , బిల్డింగ్ , హాకర్స్, సంక్షేమ బోర్డు ఏర్పాటుకోసం సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించే ఏ ప్రభుత్వం అయినా కాలగర్భంలో కలిసిపోతుందని అన్నారు కార్మికులకు కనీస వేతనం, ఓటిలు , బోనస్, పెయిడ్ హాలిడేస్, ఎర్న్ లీవ్స్ , వీక్లీ ఆఫ్ లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని, కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అధిక ధరల నియంత్ర చట్టం తీసుకువచ్చి ప్రజలను రక్షించాలని,పంచాయతీ కార్మికుల పెండింగ్ ఏరియర్స్, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ మేడే కార్యక్రమంలో సిఐటియు నాయకుడు ఆర్.రమేష్ బాబు,సంధి పాము ఇస్సాక్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ శారద ,పద్మ ,ఉష, సరోజిని, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ప్రత్తిపాటి జ్యోతి, రమణ, శైలజ, సంతోషం, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరమ్మ, శివ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు మారేశ్వరరావు, చెన్నారావు, మాజీ నాయకులు సాంబయ్య, సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, కొండలరావు, రైతు బజార్ ముఠా నాయకులు పి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం- కానూరి బుజ్జి



**నర్సాపురం మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నర్సాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కానూరి ఉదయభాస్కర్ కృష్ణ ప్రసాద్ (బుజ్జి) అన్నారు. బుధవారం నర్సాపురం టైలర్ హై స్కూల్ గ్రౌండులో క్రీడాకారులను కలిసి హస్తం గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరారు. జగన్ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినట్లయితే క్రీడలకు ప్రోత్సాహం ఉంటుందన్నారు. వశిష్ట గోదావరి బ్రిడ్జినీ నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో గుబ్బల కృష్ణారావు, మల్లిపూడి శ్రీను, న్యాయవాది పోలిశెట్టి బాబ్జి, చేగొండి బాలాజీ, పోతురాజు, మోకా శ్రీను సోడదాసి శ్రీధర్, వినుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పంచాయతీలో టిడిపి ఎన్నికల ప్రచారం



**పెడన మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం నందిగామ పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచి బొడ్డు చినబాబు ఉపసర్పంచి కాగిత లక్ష్మీ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నాయకులు దామోజీ పాలెంలో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో అనగాని అంకాలరావు అంకెం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై మీ వైఖరి ఏంటీ?

## మోదీ, అమిత్‌షా ప్రకటనలను సమర్థిస్తారా..
## బీజేపీ, వైసీపీ అభ్యర్థులకు సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు సూటి ప్రశ్న
## రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కుకు తాము కట్టుబడి ఉన్నామని వెల్లడి





**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, ముస్లిం, క్రిస్టియన్ అల్పసంఖ్యాక వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్‌లను రద్దు చేస్తామని నరేంద్రమోదీ, అమిత్‌షా చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ఇది దేశ పౌరుల హక్కులను కాలరాయడమేనని ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు చెప్పారు. మోదీ, అమిత్ షా ప్రకటనలపై ఇక్కడ పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి, వైసీపీ అభ్యర్థి తమ వైఖరిని స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. సామాజిక, ఆర్థిక పరిస్థితులు, మత ప్రాతిపదికన రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టంచేశారు. జి.కోటేశ్వరరావు బుధవారం 42వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, ప్రస్తుతం పోలింగ్ ఈవీఎంలో తనకు ఐదో నంబరు వచ్చిందని, ఎన్నికల ఫలితాల్లో మాత్రం తాను నంబర్ వన్‌గా ఉంటానని ధీమా వ్యక్తంచేశారు. ఎందుకంటే గతం అసెంబ్లీని చూశామని, అధికార ప్రతిపక్ష నేతలు పరస్పరం వ్యక్తిగత దూషణలకే పరిమితమయ్యారని, చివరికి ఇళ్లలోని మహిళలను కూడా కించపరిచేలా మాట్లాడుతూ చట్టసభల ప్రతిష్టను దిగజార్చారని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో తమ కోసం పని చేసేవారికే ఓటు వేస్తామని, ప్రజాగళం వినిపించే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపిస్తామని స్పష్టంగా చెబుతున్నారని తెలిపారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని 12 డివిజన్ల పరిధిలోని కొండ ప్రాంతాల ఇళ్లు, నివేశన స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయిస్తానని, గతం ప్రభుత్వం హయాంలో టిట్కో ఇళ్ల కోసం డబ్బులు కట్టిన 6,565 మందికి వెంటనే ఇళ్లు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గంలో పెద్ద సమస్యగా ఉన్న ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. తాను పక్కా లోకల్ అని, నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎక్కడి నుంచో వచ్చి కోట్లు పంచి ఓట్లు పొందాలని చూసేవారిని ఓడిరంచాలని, ఇక్కడే నిత్యం ప్రజల మధ్య ఉండే తనకు కంకి కొడవలి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని, తద్వారా నియోజకవర్గ అభ్యవృద్ధికి సహకరించాలని కోటేశ్వరరావు కోరారు.

# 14 లక్షల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు



**కంకిపాడు మే 1(వార్తా ప్రభ, ప్రతినిధి)** వాహన తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని సుమారు 14,24000 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వి. శ్రీనివాసరావు తెలిపారు. కంకిపాడు పోలీస్ స్టేషన్లో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలతో దావులూరు టోల్గేట్ వద్ద ఎలక్షన్ నిమిత్తం వాహనాలు తనిఖీల్లో భాగంగా తనిఖీలు నిర్వహించి గా మచిలీపట్నం కు చెందిన నరేంద్రబాబు వద్ద 14,25000 లక్షల నగదును గుర్తించినట్లు తెలిపారు. ఈ నగదుకు సరైన పత్రాలు చూపించకపోవడంతో నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ ఎస్ టి ఇంచార్జ్ జి శ్రీదేవి, ఎస్ ఐ సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెల పెన్షన్ డబ్బులు బ్యాంక్ కు వెళ్లి డ్రా చేసుకోండి-ఏటుకూరి

## గ్రామాలలో ఆటో ద్వారా మైక్ ప్రచారం చేయించిన బసవలింగేశ్వరరావు

**జి.కొండూరు: మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏప్రిల్ నెలకు సంబంధించి పెన్షన్ డబ్బులు ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేసిందని, బ్యాంక్ కు వెళ్లి పెన్షన్ డబ్బులు డ్రా చేసుకోవాలని జి.కొండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు గ్రామాలలో మైక్ ప్రచారం ద్వారా లబ్ధిదారులకు తెలియజేశారు. బ్యాంకు ఖాతా లేనివారు లేదా వికలాంగులు, ఇబ్బంది పడేవారికి లబ్ధిదారుల ఇంటికే వచ్చి పెన్షన్



అందజేయడం జరుగుతుందని, పెన్షన్ దారులు గమనించాల్సిందిగా కోరారు. మొత్తం 9 గ్రామపంచాయతీలు జి.కొండూరు, వెల్లటూరు, చెవుటూరు, వెంకటాపురం, గుర్రాజుపాలెం, చిన నందిగామ హెచ్. ముత్యాలంపాడు, కందులపాడు, ఆత్కూరు గ్రామాలలో ఆటో (త్రిచక్ర వాహనం)ద్వారా మైక్ ప్రచారం నిర్వహించారు

# శాంతి కపోతం నేను!




నింగిలోన నేనూ
ఎగిరే పావురాన్ని
గతంలోన తెచ్చే
దాన్ని ఉత్తరాల్ని
మరో పేరు కపోతము
నేనంటే గౌరవము
ఎత్తైన ప్రదేశము
నా నివాస స్థానము
శాంతికి నేను చిహ్నము
పందెంలో ప్రథమము
ఎక్కడ నను వదిలినా
చేరుతాను గమ్యము
ఇంట్లో పెంచుతారు
ప్రేమను పంచుతారు
వైద్యంలోన నన్ను
వినియోగించుతారు
ప్రేమ పావురాలని
ప్రేమికులనంటారు
ప్రేమకు సాక్షిగా నను
ఇల పోల్చుకుంటారు
పవిత్ర జీవనాన్ని
వెలలేని జీవితాన్ని
అందమైన అక్షిని
కల్గియున్న పక్షిని

**-గద్వాల సోమన్న**
,9966414580

# బహుజనవాదాన్ని గెలిపించుకొని పాలకులమవుదాం

■ ఏడున్నర కోట్లతో దొరికన వ్యక్తికి టికెట్ ఇవ్వడం హేయం ■ దారి తెన్ను తెలియని నాయకులకు టికెట్లు ■ బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఖమ్మం గత అనేక సంవత్సరాలుగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణ ఆధిపత్యానికే పెద్ద పీట వేస్తున్నాయని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలను తమ డబ్బులతో కొనుక్కోవచ్చని ఒకే ఒక కారణంతో అన్ని రాజకీయ పార్టీలు డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చుకుంటూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏడున్నర కోట్లతో దొరకడమే రఘురాం రెడ్డి అర్హత అని ప్రశ్నించారు.?ఈవిషయం తను అనడం లేదని ఎన్నికల అఫిడవిట్ లో స్వయంగా ఆయనే ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి ఖమ్మం నియోజకవర్గ నైసర్గిక స్వరూపాలు తెలియవని ఎద్దేవా చేశారు. గత అనేక సంవత్సరాలుగా పార్టీ కష్ట కాలంలో జెండాలు మోసిన కార్యకర్తలను కాదని వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ పరాయి పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావు సైతం ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పాపన పోలేదని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలుగా ప్రకటనలకే పరిమితం అవుతున్న కొత్తగూడెం మైనింగ్ కాలేజీని యూనివర్సిటీగా చేయడంలో ఒక సైతం పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు సైతం మూడు నెలల క్రితం కేవలం బిజెపి టికెట్ వస్తుందనే నమ్మకంతోటే ఇక్కడికి వచ్చి పోటీలో నిలబడ్డారని తెలిపారు ఒకవేళ ఓడిపోతే ఆయన మళ్లీ విదేశాలకు వెళ్లిపోవడం ఖాయమని స్పష్టం చేశారు. మూడు ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులను సేవ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం బట్టి టికెట్లు కేటాయించకుండా కేవలం డబ్బున్న మారాజులకే టికెట్లు కేటాయించి తమ స్వామి భక్తిని చాటుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడు మాత్రమే తమ హక్కులను వారే సాధించుకోగలుగుతారనే విశాల దృక్పథంతో డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు ఇప్పటికీ విఫలమవుతున్నారంటే ప్రశ్నించేతత్వం లేకపోవడమేనని అన్నారు. పాలన పరాయి వాళ్ల చేతిలో పెట్టి మన హక్కులను అడుక్కోవడం ఇంకా ఎంతకాలం చేయాల్సి వస్తుందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే అందుకు సరైన మార్గం బీఎస్పీ పార్టీలోనే దొరుకుతుందని స్పష్టం చేశారు. ప్రధాన పార్టీలన్నీ 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు టికెట్లను కేటాయిస్తే బీఎస్పీ పార్టీ మాత్రమే దళితుడైన తనకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా, ఖమ్మం పార్లమెంటు నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే బీఎస్పి పార్టీ మేనిఫెస్టో అని స్పష్టం చేశారు. విజ్ఞులైన ప్రజలు పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతి ఒక్కరి గుణగణాలను, పనితీరును బేరీజు వేసుకొని తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు, జిల్లా ఇంచార్జ్ లు మేకతోట పుల్లయ్య, కర్రి కృష్ణ, ఐతగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, మిరియాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి, జనసేన ఉమ్మడి మ్యానిఫేస్టో ప్రజల కలలు సాకారం చేస్తుంది

## కేశినేని శివనాథ్ (చిన్ని) సోదరి కేశినేని శ్రీదేవి



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిది)**38వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం పాల్గొన్న కేశినేని శ్రీదేవి తెదేపా జనసేన ఎన్నికల మ్యానిపేస్టో వివరించారు. గత ఐదేళ్లలో ప్రజలు అభివృద్ధికి దూరంగా వున్నారు. జగన్ దోచుకోవటం దాచుకోవటమే పనిగా పెట్టుకొని ప్రజలను పీక్కుతింటున్నాడు. నవరత్నాలంటూ నమోసాలు చేశాడు. టిడిపి, జనసేన విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రజల కలలు సాకారం చేస్తుందని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ...కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి బుధవారం 38వ డివిజన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం వాటర్ హెడ్ వర్క్స్, అండమాన్ బ్రహ్మయ్య వీధి, కృష్ణాకరకట్ట, కుమ్మరి పాలెం సెంటర్, లోటస్ అపార్టమెంట్స్, పున్నమి హోటల్ ప్రాంతాల్లో సాగింది. ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో పాటు టిడిపి జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాల గురించి వివరించారు. సుజనాచౌదరికి కమలం గుర్తుపై, శివనాథ్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎన్డీయే కూటమి అభ్యర్థుల్ని భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి , డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, డివిజన్ సెక్రటరీ ఈశ్వర్ ,బూత్ కన్వీనర్లు చీదల్లా సతీష్ , ఎ.చంటి ,మహేశ్వరరావు ,వెంపటి ,జయకిరణ్ లతో పాటు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

## అభ్యర్థి సొంటి నాగరాజు



**పెడన మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు కోరారు. పెడన నియోజకవర్గం లోని పలు గ్రామాలలో ఆయన బుధవారం పర్యటించారు. అభ్యర్థి శొంఠి నాగరాజు ఎలక్షన్ క్యాంపెయిన్ భాగంలో కృత్తివెన్ను మండలం ముల్లపర్రు గొల్లగూడెం గ్రామాలను సందర్శించడం జరిగింది అలానే అక్కడున్న సమస్యలను ప్రజల యొక్క ఆవేదనని తెలుసుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వచ్చే మంచి పథకాలను అలానే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే జరిగే అభివృద్ధిని ప్రజలందరికీ కూడా స్పష్టం అయ్యేలా చెప్పడం జరిగింది ప్రజలందరూ కూడా ఎంతో ఆప్యాయంగా ఎంతో ప్రేమగా నాగరాజు ఆహ్వానించి వాళ్ళ ఇంట్లో బిడ్డ లెక్క మనసుకు హత్తుకుని వారి యొక్క ఆవేదనని కష్టసుఖాల్ని తెలియపరిచారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కూడా పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు టిడిపి శ్రేణుల పాలాభిషేకం



**నూజివీడు మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఉమ్మడి "ప్రజా" మేనిఫెస్టో కు హర్షం వ్యక్తం చేస్తూ నూజివీడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నూజివీడు నియోజవర్గ జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి సతీమణి లక్ష్మీ కమల నూజివీడు పట్టణ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, మహిళలతో కలిసి నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పట్టణ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ , పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లీశెట్టి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు , జనసేన నాయకులు మరిదు శివరామకృష్ణ , అత్త నాగేశ్వరావు , ముత్యాల కామేష్ , కౌన్సిలర్లు పట్టణ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదే విధంగా చెరుకూరి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపి పార్టీ నుంచి టిడిపి పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది.



# బిజెపి ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన కొండా సంగీత రెడ్డి



**శేరిలింగంపల్లి, మే 1 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సంగీత రెడ్డి మాట్లాడుతూ మన శేరిలింగంపల్లి అసెంబ్లీలో బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ప్రతి ఓటర్ ని కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసే విధంగా కృషి చేయాలన్నారు. గత 10 సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం, గత నాలుగు నెలల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ యొక్క హామీని నెరవేర్చలేదన్నారు. చేవెళ్ల పార్లమెంట్ లో ఎక్కడ ప్రచారం చేసిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తామని, కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ గెలిపిస్తమని అన్ని వర్గాల వారు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. కాబట్టి మనమందరం కలిసి రానున్న ఈ పది రోజులు ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం చేయాలని ఆమె కార్యకర్తలకు దశ నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ అనిత రెడ్డి, బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్, శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మాణిక్ రావు, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీధర్ రావు, మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మధనాచారి, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చి రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, బీజేపి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు మనోహర్, బీజేపి జిల్లా అధికార ప్రతినిధి మారం వెంకట్, బీజేపి డివిజన్ అధ్యక్షులు రామ్ రెడ్డి , ఆంజనేయులు, రాజుశెట్టి , మజ్దూర్ మోర్చా జిల్లా కన్వీనర్ వరప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ , ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్, బీజేపీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విస్తృత ప్రచారం



**శేరిలింగంపల్లి, మే 1 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారక నగర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం రాజకీయాలు చేసే నాయకులు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు అయితే ప్రజా సంక్షేమ కోసం రాజకీయాలకతీతంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరొకవైపు అని, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి కానీ పదవుల కోసం కాదన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేసే నాయకుడు మన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని అన్నారు. ఇటువంటి నాయకుడిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి, సీనియర్ నాయకులు కిషన్ గౌలి, మహేష్ గౌలీ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్, బాబ్లు సింగ్, రాజు, శ్రీను, యాదయ్య, గోవింద, ప్రసాద్, ఉమేష్, గంగాధర్, కార్యకర్తలు, బసవతారక నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత కోసం పని చేస్తా

## ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సాధికారత సాధించాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. భవానీపురం కన్వెన్షన్ సెంటర్ లో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా సాధికారత నైపుణ్య శిక్షణ-ఉపాధి అవకాశాలు సెమినార్ నిర్వహించారు. ?మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని సుజనా అన్నారు. మహిళా హక్కులను జగన్ ప్రభుత్వం కాలరాసిందని, ఇందుకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్కే ఫౌండేషన్ం వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టి మహిళలకి ఉపాధి అవకాశాలను కల్పించడం శుభ పరిణామం అన్నారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ నిచ్చామన్నారు. సుజనా ట్రస్ట్ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పది వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించానన్నారు. రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గంలో వృత్తి శిక్షణ నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలను పెంపొందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తానని భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జంధ్యాల శంకర్, రోటరీ మాజీ గవర్నర్ రామారావు శ్రామిక విద్యాపీఠం డైరెక్టర్ విద్యా కన్నన్, ఆర్కే ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బి. సి.యువ నేత అందెల కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక

● కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే 1 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డి సమక్షంలో అందెల కుమార్ యాదవ్ ని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి అందెల కుమార్ యాదవ్ పెద్ద ఎత్తున తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అందేల కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధివిధానాలు నచ్చి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తూ, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరటం సంతోషంగా ఉందన్నారు. తన శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తానని అన్నారు.

# మోడల్ మిల్క్ సొసైటీ గా కాకులపాడు ఆన్లైన్ తో అనుసంధానం



**హనుమాన్ జంక్షన్,మే 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకులపాడు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘము నందు నానో సెటప్ బాక్స్ మరియు ఎనలైజర్ ను చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాగంటి హరిబాబు , సూపర్ వైజర్ బావిశెట్టి వెంకటేశ్వరరావు , పాలక వర్గ సభ్యులు , పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు .

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగపరచుకోండి

● జిల్లా బిజెపి నాయకులు ఎన్ సూరిబాబు



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిలో పనిచేసే కూలి సోదర సోదరీమణులకు జిల్లా బిజెపి నాయకులు శ్రీ మారుతి మిల్క్ లైన్ అధినేత నిగామాను సూరిబాబు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలలో అక్రమాలు జరిగితే సహించేది లేదని బినామీ తత్వం తో శ్రామికులను దోచుకుంటే సహించేది లేదన్నారు. పనిచేయండి కష్టానికి తగ్గ ఫలితాన్ని పొందాలని బ్రోకర్ల రాజ్యమైతే తగు మూల్యం చెల్లించుకోవాల్సిందే అన్నారు. అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు

# శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన ఆడపడుచు



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ముతరాసి పాలెం గ్రామం ముఖద్వారంలో ఆడపడుచు శాస్త్రోక్తంగా వైసిపి తిరువూరు నియోజకవర్గ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసుకు పూజలు నిర్వహించి ఆహ్వానం పలికారు. పవిత్ర గంగాజలాన్ని ప్రచార రథానికి వార్చి ఆయనకు పూలదండ వేసి మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ముతరాసి పాలెం నర్సాపురం గ్రామపంచాయతీ పరిధిలో స్వామి దాసు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నమ్మకం అంటే జగన్ అని జగన్ అంటే నమ్మకమని విలువలకు విశ్వసనీయతకు బ్రాండ్ అంబాసిడర్ మన జగన్మోహన రెడ్డి మాత్రమేనని చెప్పాడంటే చేస్తాడని ప్రతి ఒక్కరు నమ్ముతామన్నారు. ఓటర్ దేవుళ్ళు దీవించి అసెంబ్లీకి పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు . జగనన్న అడుగుజాడలలో సేవలందిస్తానని ఆయన చెప్పారు. బ్యాలెట్ పత్రంలో రెండవ నెంబర్ ఫ్యాను గుర్తు కు మీ పవిత్రమైన ఓటు వేసి అఖండ మెజార్టీని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి గణపతి రెడ్డి చెన్నారెడ్డి తానంకి రాంబాబు చింతల ప్రసాద రెడ్డి లింగాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# కవితలు పోటీలో డా.తురాగాకు తృతీయ బహుమతి



**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ 113వ జయంతి సందర్భంగా ఆన్లైన్ లో జరిగిన కవితలు పోటీలో తపాలా శాఖ విశ్రాంత పోస్టు మాస్టర్ రాసిన జీవిత గమనంలో సామాన్యుడు పడే వ్యధ అనే కవితకు తృతీయ బహుమతి లభించింది.ఈ సందర్భంగా డాక్టర్.సూర్యారావుకు పలువురు అభినందనలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన నరేందర్ సింగ్ బాలి







**మైలవరం,మే 1 (వార్తాప్రభ) :** పోలింగ్ కేంద్రాలలో ఈ నెల13 వ తేదీన పోలింగ్ జరగనున్న దృష్ట్యా మైలవ రం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం పరిధి లోని గొల్లపూడి,నల్లకుంట, జక్కంపూడి, వైయస్సార్ కాలనీ, కొత్తూరు తాడేపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను మ్కెలవరం, నంది గామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో తగినంత వెలుతురు, త్రాగునీరు, విద్యుత్,మరుగుదొడ్లు, అవసరమైన చోట షామియానా వంటి సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. **ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి:** ఓటు యొక్క ప్రాముఖ్యత,వోటర్ భాద్యత, మన ఓటుహక్కును ఎలా వినియోగించుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు.ఈనెల 13న జరిగే పోలింగ్ పండుగలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల పరిశీలకులు నరేంద్ర సింగ్ బాలి ప్రజలను కోరారు. **విటిపిఎస్ ను సందర్శించిన పరిశీలకులు:** ఇబ్రహీంపట్నం విటిపిఎస్ ను నరేంద్ర సింగ్ బాలి సందర్శించి ఉద్యోగు లతో సమావేశమయ్యారు. ఉద్యోగస్తులు కుటుంబ సభ్యులు ఈనెల 13న ఓటువేసి నూరు శాతం ఓటింగ్ నమోదయ్యేలా చూడాలని అన్నారు.

# తెలుగుదేశం, జనసేనలో పెద్ద ఎత్తున చేరికలు..

● కండువా కప్పి ఆహ్వానించిన కొలుసు నితిన్ కృష్ణ, ముత్యాల కామేష్.





**నూజివీడు,మే 1 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ అభిమానులు, గ్రామ ప్రముఖులు, మరియు కొందరు వైసిపి నాయకులు నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్ధసారథి కుమారుడు కొలుసు నితిన్ కృష్ణ , నూజివీడు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు ముత్యాల కామేష్ ల ఆధ్వర్యంలో టి.డి.పి., జనసేన పార్టీలలో చేరారు.వారికి కొలుసు నితిన్ కృష్ణ , ముత్యాల కామేష్ జనసేన కండువాలు, తెలుగుదేశం కండువాలు కప్పి ఎన్ డి ఏ కూటమిలోనికి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా కొలుసు నితిన్ కృష్ణ మాట్లాడుతూ ఎన్ డి ఎ కూటమికి మద్దతు ఇచ్చి జనసేన, తెలుగుదేశం పార్టీలో చేరుతున్న సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..వెంకటయపాలెం గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధిగా పనిచేస్తాను అని కొలుసు నితిన్ కృష్ణ హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమం లో నూజివీడు మండల జనసేన ఉపాధ్యక్షులు ఇంటూరి చంటి గారు , గ్రామ టిడిపి అధ్యక్షులు ఇందుపల్లి శ్రీను , టిడిపి నాయకులు మాపర్తి రాజు , మాజీ వార్డు మెంబర్ ఇందుపల్లి తిరుపతిరావు, వార్డు మెంబర్ అనమాల జగన్మోహన్ రావు , నంది పాము రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు... దోడ్ల నాగాంజనేయులు , ఇంటూరి సుబ్బారావు, ఇంటూరి త్రిలాల్ శివచంద్, చామకూరి నరసింహారావు, పసుపులేటి సాంబశివరావు, కోలా ఉమామహేశ్వరరావు, కోలా హరీష్, కోలా కిషోర్, చీమల విజయ్, చీమల ఉదయ్, దొడ్ల తేజ్ రోహిత్, బలగం శెట్టి భవాని శంకర్, ఉప్పు రాంబాబు, ఉప్పు గంగాధర రావు, ఉప్పు గోపి, దొడ్ల పవన్ కళ్యాణ్, ఇందుపల్లి ప్రేమ్ కుమార్, నల్లమోతు గణేష్, కోట ఇమాన్యులు తదితరులు జనసేన పార్టీలో చేరారు. అదేవిధంగా సోదిమెళ్ళ రాంప్రసాద్, కలపాల కాళిదాసు , ఇందుపల్లి యెబు, కొండేటి తిరుపతి స్వామి, నంద్రు జయరాం తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ఘనంగా నందం వసంత తృతీయ వర్ధంతి



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇంగ్లీషు ఉపాధ్యాయినిగా పనిచేసిన నందం వసంత తృతీయ వర్ధంతిని కుటుంబ సభ్యులు పెడనలో ఘనంగా నిర్వహించారు. వసంత ప్రముఖ కథా రచయిత పాత్రికేయుడు నందం రామారావు ప్రధమ కుమార్తె. నందం వసంత తమ్ముడు శ్రీనివాస్ విజయవాడ దూరదర్శన్ లో గ్రేడ్ వన్ కెమెరామెన్ గా పనిచేస్తున్నారు. 2021 లో కోవిడ్ బారిన పడిన వసంత మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా ఆమె ఆరోగ్యం కుదుటపడింది. ఇంటికి రెండు రోజుల్లో తీసుకు వెళ్ళవచ్చు అని డాక్టర్లు చెప్పారు. అయితే వసంత ఆరోగ్యం మే ఒకటో తారీఖున క్షీణించడంతో రాత్రి 10 20 గంటలకు తుది శ్వాస విడిచింది. కాగా బుధవారం వసంత తృతీయ వర్ధంతి సందర్భంగా పెడనలోని చౌడేశ్వరి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. మచిలీపట్నంలో నందం ఇంటి వద్ద కుటుంబ సభ్యులు వర్ధంతిని జరిపారు. ఈ కార్యక్రమంలో వసంత చెల్లెలు కుమ్మరిగుంట పద్మావతి మరిది మధు, తమ్ముళ్లు నందం శ్రీనివాస్ కుమార్, నందం ఉమామహేశ్వరరావు మరదలు సునీత, కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ చేసిన హెూంగార్డు కు ఆర్థిక సహాయం చెక్ అందజేత



**విజయవాడ పశ్చిమ, మే 1 (వార్తాప్రభ) :** విజయవాడ నగరంలో పనిచేస్తున్న హెూంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హెూంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హెూంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా హెూంగార్డ్ పామర్తి లక్ష్మి విజయవాడ నగర హెూంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ బుధవారం న పదవీ విరమణ చేశారు. పదవీవిరమణ చేసిన పామర్తి లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును పోలీస్ కమిషనర్ పి. హెచ్.డి. రామకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఇన్ చార్జ్ డిప్యూటి పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కృష్ణ మూర్తి నాయుడు చేతులమీదుగా పదవీ విరమణ చేసిన పామర్తి లక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దళిత ఉద్యమ నేత కుర్మా యెహన్ కు ఘన వీడ్కోలు....

● అంతిమ యాత్రాలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్. అయన మరణం తీరని లోటు... యోహాన్ సేవలు ఆదర్శ నీయం.....





**విశాఖపట్నం,మే 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర దళిత ఉద్యమ నేత కూర్మా యోహాన్ గత కొంత కాలం అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ హాస్పటల్లో ఈ రోజు తుది శ్వాస విడిచారు. పార్ధవదేహాన్ని సందర్శనార్థం కుర్మాన్నపాలెంలో ఆయన నివాసానికి తీసుకువచ్చారు.ప్రముఖులు రాజకీయ అధికారులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దళితులకే కాక బడుగు బలహీన వర్గాలు. మైనార్టీలు. యోహాన్ చేసిన పలు సేవలు గుర్తు తెచ్చుకుని పలువురు మాట్లాడుకుని మంచి నాయకుడునీ కోల్పోయామని సంతాపం వెలిబుచ్చారు.నివాళు లర్పించినా వారు రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్. గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్,మాజీ గాజువాక పురపాలక సంఘం చైర్మన్ వి వి యన్ యం రాజా. ఉత్తరాంధ్ర గీత సహకులాల యువజన సంఘం అధ్యక్షులు ఏకుల వెంకటేష్ గౌడ్.జిల్లా కాంగ్రెస్ నాయకులు చెల్లుబోయిన నాయుడు. జిల్లా వైఎస్ఆర్సిపి వైస్ ప్రెసిడెంట్ దామ సుబ్బారావు నాయకులు కెబిఆర్ అంబేద్కర్, మాటూరు శ్రీనివాసరావు,మెడికల్ షాప్ బాబు. మాడిసి కనకరాజు, జెర్రిపోతుల గోవిందరావు, పోలవరపు రమణబాబు, యోహాను వెంట రాష్ట్ర నలుమూలల నుంచి అభిమానులు భారీగా అంతిమయాత్రలో పాల్గొన్నారు

# మే డే సందర్భంగా కార్మిక సంఘాలు భారీ ర్యాలీలు



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మేడే పర్వదినం సందర్భంగా సిపిఎం సిపిఐ సిపిఎంఎల్ పలు రాజకీయ పార్టీలకు చెందిన అనుబంధ కార్మిక సంఘాలు భారీ ర్యాలీ లను నిర్వహించాయి. సిపిఎం నాయకులు నాగరాజు జ్ఞానరత్నం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు, సిపిఎంఎల్ రాష్ట్ర నాయకులు హరినాథ్ సిపిఐ నాయకులు త్యాగరాజు గంజినబోయిన రాము ఆకుల శ్రీనివాసరావు సగుర్తి శ్రీనివాసరావు తదితరులు పలు ర్యాలీలు నిర్వహించారు.

# పెడన మండలం లో పర్యటించిన నందమూరి రామకృష్ణ



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన మండలంలో రోడ్ షో గా పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ బుధవారం నాడు పెడన మండలంలో పర్యటించారు. జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నందమూరి నుంచి జింజర్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అర్జా వెంకట నగేష్ శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ - జనసేన -బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కృష్ణాజిల్లా యాదవుల రాజకీయ ప్రయాణం ఎటువైపు..?

● ఎన్నికల తర్వాత రొండి కృష్ణ యాదవ్ కీలకపాత్ర పోషిస్తారా..?



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా యాదవులకు ఈ 2024 మే 13 న జరిగే ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ కూడా ఒక్క ఎంఎల్ఏ లేదా ఎంపి సీట్ కేటాయించలేదు.,ఐతే.., ఈ సారి కృష్ణాజిల్లా యాదవ సోదరులలో అత్యధిక శాతం ఏక తాటి పైకి వచ్చి టీడిపి కి మద్దతు తెలపటం లో ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి రొండి కృష్ణ యాదవ్ గా పలువురు యాదవులు పేర్కొంటున్నారు. ఆయనకు కృష్ణాజిల్లా లోని అన్ని రాజకీయ పార్టీల యాదవ ముఖ్య నాయకులందరి తోనూ మంచి సంబంధాలు వుండటం తో పాటు.,ప్రస్తుతం వైఎస్ఆర్సీపీ నుండి టీడిపి కి రావటం.,ఆయన కు అన్ని రాజకీయ పార్టీల యాదవ ముఖ్య నాయకుల సంబంధాలు మరింత బలపడినట్లు అయింది., మచిలీపట్నం పార్లమెంట్ జనసేన అభ్యర్థి బాలశౌరి తో ఆయనకు వున్న మంచి సాన్నిహిత్యం.., జనసేన యాదవ సోదరులు సైతం.. ఆయన మాటకు విలువ ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. కె.పి.సారథి, కొల్లు రవీంద్ర లు సైతం ఆయనకు అండగా వుండటం,బందరు రూరల్ లో ఎన్నికల వ్యూహ్యకర్త గా,టీడిపి యాదవ ముఖ్య నాయకుడు గా, కొల్లు రవీంద్ర అనుచరుడు గా పేరున్న కె.పి.రామస్వామి తో సైతం ఆయన కు సన్నిహిత సంబంధాలు వున్నట్లు సమాచారం.,బందరు కార్పోరేషన్ లోనీ యాదవ సంఘ ముఖ్య నాయకులు దాదాపు అధిక శాతం ఆయనకు వ్యక్తిగతంగా అండగా వుండటం ఆయనకు కలిసొచ్చే అంశం.అందులోనూ మొదటి నుండి టీడిపి బందరు లో యాదవులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించింది.,వారిలోఎంపి గా కె.పి. రెడ్డయ్య, ఎంఎల్ఏ గా బొర్రా వెంకట స్వామి, ఎం ఎల్ సి గా బచ్చుల అర్జునుడులకు అవకాశాలు కల్పించడం గమనార్హం. ఈ సారి టీడిపి అధికారం లోకి రాగానే యాదవలకు మంచి భవిష్యత్ వుంటుందనే యాదవ్ సోదరులు ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో గ్రంథాలయ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్ అంటే బహుశా ఎక్కువమందికి పరిచయమే గాని.., కృష్ణాజిల్లా యాదవ లలో మాత్రం రొండి కృష్ణ అంటే తెలియనోళ ఉండకపోవచ్చు.. ఆయన రాజకీయ నాయకుడు మాత్రమే కాదు.ప్రజా సేవకుడు..బడుగు బలహీనవర్గాలకు, సైనికుడు...యాదవ, బిసి వర్గాల ఆత్మీయుడు, కమ్యూనిస్ట్ నాయకుల్ని సైతం ఆశ్చర్య పరిచే విధంగా యాదవ లను సంఘటితం చేయగల సమర్థుడు ఆయన. గత సంవత్సరముగా పార్లమెంట్ సభ్యులు బాలశౌరి సహకారంతో రొండి కృష్ణ మచిలీపట్నం యాదవులకు ఎక్కడ లభించని విధంగా సహకారం అందించారు. నిబద్ధత గల యాదవ సంక్షేమ పోరాట యోధుడు రొండి..,నిజాయితీగా బ్రతుకుతున్న రాజకీయ నాయకుడు, ఆయన,మానవత్వమున్న సమాజ సేవకుడు. అంకితభావంతో పనిచేసిన ఉద్యోగుల్ని,అధికారుల్ని చూసాం.. ప్రజల కోసం ప్రాణాలిచ్చే విప్లవకారుల్ని చూసా0 కానీ యాదవల కోసం నిస్వార్థంగా పరితపించే ఆత్మీయవ్యక్తి ఆయన. అంతటి మహెూన్నత వ్యక్తి గూర్చి తెలియని కృష్ణాజిల్లా యాదవ్ లు ఉండరేమో. బందరు యాదవ లకు ఐతే కొత్త గా పరిచయం చేయాల్సిన అవసరమే లేని పేరు రొండి కృష్ణ దివ్యమైన ముఖ తేజస్సు,..సామాన్యుడిలా ఉండే ఆహార్యం...అందరికి మనవాడే అనిపించేలా ఉండే సింప్లిసిటీ...ప్రతి ఒక్కరినీ వరస కలిపి పిలుస్తూ, నిరంతరం ప్రజలకు నిజమైన సేవచేస్తూ ప్రచారం యావ లేని ఓ ఆత్మీయ వ్యక్తి ఆయన. చాలా సాదాసీదా వ్యక్తిలా అందరి పనులు చాలా ఓర్పుగా చేస్తూ.. పదిమందికి పెట్టె గుణాన్ని,సమస్య పరిష్కరించే తత్వాన్ని.. తన ఓర్పు,అనుభవం,తెలివి రంగరించి ఎందరి జీవితాల్లోనో వెలుగునింపుతున్న ఆ గొప్పవ్యక్తిని చూస్తే ఆశ్చర్యమేస్తుంది..ఒక వ్యక్తి ఇన్ని గంటలు జనం కోసం పనిచేయడం,ఇన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండటం,ఒక్కసారి చూసిన వ్యక్తిని సంవత్సరాల తర్వాత చూసిన ... పలకరించడం సాధ్యమేనా అనీ!! బందరు నలుమూలల నుండే కాకుండా కృష్ణా జిల్లా నుండి కూడా తమ సమస్యలు పరిష్కరించుకోవదానికి ధనికులు,పేదలు అన్ని వర్గాల యాదవ్ లకు అందుబాటులో ఉండే ఆయన ,ఆఫీసు గది చూస్తే సాదాసీదాగా 10 కుర్చీలు,ఒక టేబులు,ఒక కంప్యూటర్ ఒక పి.ఏ గేదె పోయిన సమస్య నుండి..పొలం సరిహద్దు సమస్యల వరకు,అన్నదమ్ముల గొడవ నుండి తీవ్ర రాజకీయ నాయకులు గొడవల వరకు,ముఖ్యంగా భార్యాభర్తల గోడవలైతే... విడాకులు తీసుకోవాల్సిన జంటలను సైతం కలిపి పంపిన చతురత,కార్య దక్షత ఆయనిది.ఇదే బందరు ముఖ్య పట్టణంలోకి ..సమస్యలతో వచ్చి ..సమస్య లకు పరిష్కరం దొరికింది అని ఆనంద పడ్డ వారెందరో దిన చర్య నడక తో మొదలు ఆఫీసులోకి రాగానే చాలా మంది మంది నిరీక్షణ...,వారిలో అత్యవసర సమస్యల వారిని ఒక్కొక్కరుగా లోపలకు పిలవడం,సమస్య వినడం,అప్పుటికప్పుడు సంభంధిత అధికారికి లేదా సమస్య ఆవలి వ్యక్తికి ఫోన్ చేయడం సమస్యను పరిష్కరించడం..,ఆయన దినచర్య .., అందరి సమస్యలు తెలుసుకుని పరిష్కారం సూచిస్తూ...బయట పాల్గొవాల్సిన కార్యక్రమాలకు వెళుతూ.... పార్టీలకతీత వ్యక్తిగా...యాదవ్ సోదరి సోదరులు.. తమ మనిషి అని చెప్పుకొనే మహెూన్నత వ్యక్తి రొండి కృష్ణ యాదవ్. యాదవ్ సోదరుల కోరిక మేరకు.. ఆయనకు పార్టీ లో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం టి.డి.పి.కి ఎంతైనా ఉంది. బందరు యాదవులకు పెద్ద దిక్కుగా రొండి కృష్ణ వుంటారని యాదవులు పేర్కొంటున్నారు. రాబోయే ఎన్నికల్లో బాలశౌరి, కొల్లు రవీంద్ర లకే కాక కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గం తిరుగుతూ యాదవ సోదరుల మద్దతూ కూడగడుతూన్నారు... మరి ముఖ్యంగా బందరు రూరల్ గ్రామాల లోనూ.. రాత్రులు సైతం ...,టీడిపి యాదవ ముఖ్య నాయకులు కె .పి.రామస్వామి మరియు కొందరు బందరు కార్పోరేషన్ లోని ప్రముఖ యాదవ నాయకులతో కలిసి....టీడిపి గెలుపు కోసం రోండి రహస్య భేటీ లు జరుపుతున్నట్లు సమాచారం.,కృష్ణా జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా చేసినప్పటి పరిచయాలు..ఆయనకు బాగా ఉపయోగపడుతున్నట్లు ఒక సమాచారం.ఎన్నికల అనంతరం.. యాదవ సోదరులకు రోండి పెద్ద దిక్కుగా అవుతాయని యాదవ సోదరులు ఆశిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా టీడిపి సైతం ఆయనకు మంచి భవిష్యత్ ఇస్తుందని జిల్లా యాదవులు ఆశిస్తున్నారు.

# పచ్చటి పొలాల మధ్య చేపల చెరువులు

- ధనార్జనే ధ్యేయంగా నిషేధిత చేపల పెంపకం....! ●కోళ్ల వ్యర్థాలు వేసి ఫంగస్, క్యాట్ ఫిష్ చేపల పెంపకం ● ప్రజల ప్రాణాలతో చెలగాటం ●విజయవాడ రూరల్ గొల్లపూడి పరిసర ప్రాంతాలలో అడ్డగోలుగా చేపల పెంపకం ● చోద్యం చూస్తున్న మత్స్య శాఖ అధికారులు






**విజయవాడ రూరల్ , గొల్లపూడి,మే 1 (వార్తాప్రభ) :** గొల్లపూడి పరిసర ప్రాంతాలలో పచ్చని పొలాల మధ్య హానికర క్యాట్ ఫిష్, ఫంగస్ చేపల పెంపకం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని చుట్టు పక్కల రైతులు గగ్గోలు పెడుతు న్నారు.అసలు చేపల చెరువులకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎలా ఇచ్చారు? అనుమతులు లేకపోతే మత్స్యశాఖ అధికారులు ఏం చేస్తున్నా రని రైతులు ప్రశ్నిస్తు న్నారు.కనీసం చెరువుల పక్కనున్న రైతులను కూడా అడిగే పనిలేదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చేపల చెరువుల నిర్వాహకులు, మత్స్య అధికారులు కలిసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రణాలతో చెలగాటం ఆడుతు న్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వీరిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.చేపల చెరువుల నిర్వాహకులు ఎవరినీ ఖాతరు చేయని పరిస్థితి ఏర్పడిందంటే వారికి మత్స్య శాఖ అధికారుల అండదండలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని రైతులు వాపోతున్నారు.ఇలాగే కొనసాగితే మరిన్ని చెరువులు పుట్టుకొచ్చే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతు న్నారు.మరోవైపు క్యాట్ ఫిష్ మరియు ఫంగస్ చేపల పెంపకాన్ని ప్రభుత్వం బ్యాన్ చేసినా వీటి పెంపకం మాత్రం ఆపడంలేదు. వాటికి ఆహారంగా రోజు వందల కిలోల కోళ్ల వ్యర్ధాలను వాహనా లలో (వ్యానులు )తెచ్చి చెరువులలో వేస్తున్నారు. ఇది తెలిసినా మత్స్య శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు అంటున్నారు.గతంలో అనేక సార్లు ఈ చెరువులపై సమాచారం ఇచ్చినా మత్స్య శాఖ అధికారులు కానీ, రెవెన్యూ శాఖ అధికారులు గానీ స్పందించకపోవడం గమనార్హం.చేపల చెరువుల నుంచి వచ్చే దుర్వాసన భరించలేక పోతున్నామని స్థానిక రెవిన్యూ అధికారులకు మొరపెట్టుకున్న కూడా అధికారులు మాత్రం కన్నెత్తి చూడడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి అనుమతులు లేకుండా విచలవిడిగా చెరువులు తవ్వి వాటిలో నిషేధిత చేపల పెంపకాన్ని అరికట్టి చెరువుల నిర్వాహకులపై చర్యలు తీసికోవాలని రైతులు కోరుతున్నారు.

# చంద్రబాబు పాలనలో అభివృద్ధిలో రాష్ట్రం అగ్ర పదాన ఉంటే.. జగన్ పాలనలో గంజాయి, మైనింగ్, ల్యాండ్ మాఫియాలతో అగ్ర పదాన నిలుస్తుంది

- గుడివాడ నియోజకవర్గంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచారం.. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ నందివాడ మండలం -జొన్నపాడు, పుట్టగుంట, పెదలింగాల గ్రామాల్లో ఓటర్లను అభ్యర్థించిన రామకృష్ణ..



**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం లో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరీ, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాముతో కలిసి రామకృష్ణ నందివాడ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ- జొన్నపాడు, పుట్టగుంట, పెదలింగాల గ్రామాల్లో ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన గుడివాడ గడ్డపై ప్రచారం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. వైసీపీ ప్రభుత్వ దోపిడీలో నష్టపోతున్న ప్రజల కోసం, నేడు ప్రచారాన్ని ప్రారంభించాము. సంక్షేమ ప్రదాత అన్న ఎన్టీఆర్,సంక్షేమానికి మరో అర్థం టిడిపి అనేలా ఎన్టీఆర్,చంద్రబాబు పాలన సాగింది. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ప్రజల మంచి కోసం సంక్షేమాలు చేస్తే, జగన్ మాత్రం దోచుకోవడానికి పథకాలు వాడుకుంటున్నాడు. ఐదేళ్ల రాక్షస పాలనలో వెనక్కి పోయి- అప్పుల పాలైన రాష్ట్రాన్ని చూస్తే ఎంతో బాధ కలుగుతుంది. మే 13న జరిగే పోలింగ్ లో ప్రజలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి- మన తలరాతను మార్చుకోవాలన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రజల ప్రతినిధిగా మనకోసం నందమూరి రామకృష్ణ మన గుడివాడ వచ్చారు.. మాట ఇస్తున్నాం నందమూరి కుటుంబానికి జరిగిన అవమాన్ని తుడిచేలా బుద్ధి చెబుతామన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇంటింటికి కుళాయి, మారుమూల గ్రామాలకు రోడ్లు వేయించే బాధ్యత నాదన్నారు. ప్రజలందరూ మొదటి ఓటు గ్లాస్ పై రెండో ఓటు సైకిల్ పై నొక్కి గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి, జనసేన కమిటీల సభ్యులు, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెనిగండ్ల విజయాన్ని కాంక్షిస్తూ.. 11వ వార్డులో పెద్దు శ్రీకాంత్, పిన్నమనేని ప్రతాప్‌ల ఎన్నికల ప్రచారం..




**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుడివాడ పట్టణం 11వ వార్డ్ నందు సూపర్ సిక్స్ మరియు ముస్లిం మైనారిటీ సంక్షేమం కోసం 50 ఏళ్లకే పెన్షన్, దుల్హన్ పథకానికి కొనసాగింపుగా లక్ష రూపాయలు అందజేత, హజ్ యాత్రకు వెళ్ళే ఒకొక్క ముస్లింకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, ఈద్గాలకు, ఖబరస్థాన్ లకు స్థలాలు కేటాయించడం గురించి ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులకు వివరించిన యువ నాయకులు పిన్నమనేని ప్రతాప్. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా బాలశౌరీ గ్లాసు గుర్తు కి గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా మన జన నాయకుడు వెనిగండ్ల రాము గారికి సైకిల్ గుర్తు కి ఓట్లు వేయాలని ఈ సందర్భంగా కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ జబీన్, మౌలాలీ, అబ్దుల్ షరీఫ్, కరిముల్ల, చిన్న, షాహిద్, మోబీన్, నూర్జహాన్, మల్లిక, అహ్మద్, సుమత్, చాన, సిద్దు, షాహిద్, సాయి, అఫ్రోజ్, ఫిరోజ్, షేక్ ఇర్ఫాన్, రఫీ, ఫైజ్, మసుమ్ మరియు మత పెద్దలు, ముస్లిం యువత, తెలుగు యువత, ఐటీడీపీ, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** మంగళవారం మే డే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యుడైన కోనా రామారావు ప్రథమ కుమారుడి 19వ వర్ధంతి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చౌరస్తాలో చలివేంద్రము మజ్జిగ పంపిణీ కార్యక్రమం వారి కుమారుడైన వెంకట అశోక్ కుమార్ ఆత్మశాంతికి రామారావు మణెమ్మ దంపతుల సౌజన్యంతో మానవతా గుడివాడ ప్రెసిడెంట్ జయలక్ష్మి గారి ఆధ్వర్యంలో 1100 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం కన్యకా పరమేశ్వరి గుడి చైర్మన జవ్వాజి గంగరాజు గారిచే మరియు కమిటీ సభ్యులు గోపాలకృష్ణ గారిచే ప్రారంభించిచేయడం జరిగినది. బొగ్గవరపు తిరుపతయ్య గారు కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా జిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు, చైర్మన్ మారుతి ప్రసాద్ రావు, వైస్ చైర్మన్ వేణుగోపాలరావు, డైరెక్టర్ సీతారామస్వామి కార్యవర్గ సభ్యులైన వెంకట మోహన్ రావు, కోన రామారావు, గంట చంద్రశేఖర రావు, సామి రామ్మోహన్ రావు, అడ్వైజరీ బోర్డు సభ్యులు నందమూరి పద్మజ, శైలజ, కొల్లా బత్తుల రామకృష్ణ రాధ, దుర్గ భవాని, బి రాధాకృష్ణ, ఘంటసాల రామకృష్ణ, నాగేశ్వర శర్మ, శేఖర్ మరియు ఇతర మానవ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# మహిళా సంక్షేమ ప్రభుత్వం కోసం.. ఆశాజనకంగా ఉన్న ఎన్‌డిఏ ఉమ్మడి మేనిఫెస్టో

- చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి..
- ధన్యవాదాలు తెలిపిన కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత



**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** సూపర్ సిక్స్ పథకాలు ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య భీమా, సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు, జిల్లా అంతట మహిళలకు ఉచిత బస్సు చార్జీలు, చంద్రన్న బీమా 10 లక్షల రూపాయలు పెన్షన్ పెంపు, 4000 రూపాయలు ప్రతినెల ఇంటికి తెచ్చి ఇవ్వటం వీటితో పాటు రోడ్డు పరిశ్రమలు ఉద్యోగాలు కల్పించడం మహిళలకు జీవనోపాధి కల్పించడం వడ్డీ లేని రుణాలు ఇలా అనేకమైనవి ఎన్డీఏ కూటమి అధికారంలో రాగానే ప్రజలకు అందించను న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికార ప్రతినిధి తులసి రాణి, డ్వాక్రా నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కొల్లి రమ్యశ్రీ, గుడివాడ పట్టణ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, సెక్రటరీ గొర్ల శ్రీలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శి వేమూరి సుజాత, ముస్లిం మైనార్టీ మహిళ మల్లికా బేగం ఆస్మా, దుర్గగుడి మాజీ సభ్యురాలు విశ్వనాథపల్లి మాదాల సునీత, తెలుగు మహిళలు యాసం లంకమ్మ, పావులూరి సీతమ్మ, భూలక్ష్మి, గుడివాడ నియోజకవర్గ తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద బాబు.. ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి : గుడివాడ వైఎస్ఆర్సిపి నేతలు

- గుడివాడ వైసిపి ఎన్నికల కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు.. పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను.. జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి లు ప్రెస్ మీట్



**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారణ చేస్తున్నాయని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను మరియు జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డిలు ఆరోపించారు. చంద్రబాబు ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలన్నీ పూర్తి అవాస్తవమని నాయకులు ఖండించారు. నీతి అయోగ్ సూచనలతో దేశవ్యాప్తంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు అవుతుందన్నారు. ఈ యాక్ట్ కేవలం మన రాష్ట్రానికే పరిమితం కాదు., ఇప్పటికే యూపీ లాంటి అనేక పెద్ద రాష్ట్రాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు అవుతుందని తెలిపారు. ఎన్నికల్లో గెలవడానికి టిడిపి అసత్య ప్రచారాలకు పాల్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ కాల్ చేసి, మెసేజ్ పెట్టి జగన్ మీ భూములు కాజేస్తాడని ప్రతిపక్షాలు చెబుతున్నాయని పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. జగన్ ఎలాంటి వాడో బాబుకు తెలీదేమో.. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదలందరికీ తెలుసన్నారు. జగన్ భూములు ఇచ్చేవాడు కానీ తీసుకునేవాడు కాదని ఆ విషయం పెత్తందారులకు తప్ప అందరికీ తెలుసన్నారు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి బాబుకు తెలుసా అని నాయకులు ప్రశ్నించారు. మీ భూముల మీద మీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశమన్నారు. 100 సంవత్సరాల క్రితం బ్రిటిషనర్లు ఉన్నప్పుడు సర్వే జరిగిందని.. ఆ తర్వాత సర్వే జరగలేదన్నారు. గ్రామ సచివాలయాల్లో 15 వేల సర్వేయర్లను పెట్టించి ఇలా సర్వే గతంలో ఎవ్వరూ చేయించలేదన్నారు. ఆ సర్వే లేక భూములన్నీ సబ్ డివిజన్ జరగక, భూముల కొలతలు సరిగ్గా లేక అమ్ముకోడానికి కొనుక్కోడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారని వైసీపీ నాయకులు తెలిపారు. కోర్టుల చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతూ, డబ్బులు ఇచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పరిస్థితి మార్చాలి అని ప్రతి ఒక్కరి భూమి మీద సంపూర్ణ హక్కు ఇవ్వాలని ప్రతి గ్రామంలో ప్రభుత్వం రీ సర్వే చేయించిందన్నారు. వాళ్ల భూముల మీద సర్వ హక్కులూ వాళ్లకి ఇవ్వడానికి బౌండరీస్ నాటించి, రికార్డులన్నీ అప్డేట్ చేసి ఆ పత్రాలన్నీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ రైతులకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలి కానీ దాని మీద కూడా దుష్ప్రచారాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్సిపి నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, వెంపటి సైమన్, చుండూరు శేఖర్, గానుగుల ఆనంద మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి నాయకులు



**కంకిపాడు,మే 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో పార్లమెంట్ అభ్యర్థి బాలసోరి ,పెనమలూరు నియోజకవర్గం బోడె ప్రసాద్ ,కూటమి అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా టిడిపి, జనసేన ,బిజెపి కూటమి నాయకులు రెండు వర్గాలుగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బందర్ రోడ్డు పెట్రోల్ బంకు వద్ద నుంచి ఒకటవ తూము వరకు డప్పు వాయిద్యాలతో కూటమి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. పాశం లక్ష్మణ స్వామి నగర్, బొచ్చు పేట, లాక్ రోడ్డు ప్రతి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి గ్లాస్ గుర్తుకి సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఓటమి నాయకులు మాట్లాడుతూ అవినీతి పాలన అంతమొందించాలంటే వైసీపీని గద్దె దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు కోటమి నాయకులు కొండ నాగేశ్వరరావు, పులి శ్రీను, గోగినేని రమణ , బండి నాంచారయ్య ,గుమ్మడి కిరణ్, బాజీ ,వణుకురు విక్రం, బోర్ర వెంకట్. ఏనుగు జయప్రకాష్, రమేష్ ,జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా. కుందేరు గ్రామంలో మూడవరోజు బుధవారం పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి బోడె ప్రసాద్ తనయుడు వెంకట్రాం ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కాటం ఖాయం

- పాత్రికేయుల సమావేశంలో ఎమ్ ఎల్ సి పోతుల సునీత



**పెడన,మే 1 (వార్తాప్రభ) :** రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత ధీమా వ్యక్తం చేశారు.బుధవారం సాయంత్రం ఉప్పాల రాము కార్యాలయంలో ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ప్రధానంగా చేనేత సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన చర్యల గురించి వివరించారు. అలాగే చంద్రబాబు ప్రభుత్వంలో చేనేత వర్గాలకు ఆయన చేసిన ద్రోహం గురించి కూడా తెలియచెప్పారు. రానున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మరోసారి చేనేతలకు లాభదాయకమైన ప్రయోజనాలను కల్పించనునట్లు తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన బూటకపు హామీలను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. పెడన నియోజవర్గంలో ఉప్పాల రాము గెలుపు తధ్యమన్నారు. ఇంకా ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కటకం ప్రసాద్ బందారు ఆనందప్రసాద్ కొసనం కరుణ కుమారి యర్రా టార్జాన్ ఉప్పాల వాసు జెన్యావుల మారేశ్వరరావు వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గన్నవరం మండలంలో యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారం



**గన్నవరం,మే 1 (వార్తాప్రభ) :** జక్కుల నెక్కలం, సావారి గూడెం గ్రామాల్లోనీ ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. ప్రచారంలో ప్రజలు కూడా పెద్దఎత్తున పాల్గొని యార్లగడ్డకు మద్దతు పలికారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా గన్నవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, అదేవిధంగా గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి బాలశౌరి గారిని ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. ముందుగా ఆయా గ్రామాల్లో పర్యటించిన యార్లగడ్డ గారికి, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188